ప్రజాశక్తి

గురువారం 15 జూన్ 2023 8 పేజీలు



ఎన్‌టిఆర్



కృష్ణా



ఉమేష్ వరుణ్‌ను అభినందిస్తున్న నందిగామ ఎంఎల్ఎ మొండితోక జగన్మోహనరావు

స్టేట్ ఫస్ట్ ర్యాంకర్ ఉమేష్‌కు అభినందనలు

ప్రజాశక్తి - నందిగామ : ఎపి ఇఎపి సెట్ ఫలితాల్లో ఎన్టీఆర్ జిల్లా నందిగామ పట్టణానికి చెందిన విశ్వేశ్వరరావు–దేవికీదేవి కుమారుడు చల్లా ఉమేష్ వరుణ్‌కు స్టేట్ ఫస్ట్ ర్యాంకు సాధించారు. చల్లా ఉమేష్ వరుణ్‌కు 158.3 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో మొదటి స్థానంలో నిలిచారు. వరుణ్ ఎల్‌కెజి నుండి యుకెజి వరకు నందిగామలోని రిషితేజ స్కూల్, మొదటి నుండి నాలుగో తరగతి వరకు నందిగామలోని నెల్లూరు రవీంద్ర భారతిస్కూల్, 5వ తరగతి చిలకలూరిపేట లోని విజేత నవోదయ కోచింగ్ సెంటర్, ఆరో తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు గుంటూరులోని భాష్యం విద్యా సంస్థల్లో చదువుకున్నారు.

ప్రఖ్యాత ఐఐటిలో కంప్యూటర్స్ సైన్స్ చదవడమే లక్ష్యం : ప్రజాశక్తితో ఉమేష్ వరుణ్

మొదటి ర్యాంక్ సాధించిన సందర్భంగా ఉమేష్ వరుణ్ ప్రజాశక్తితో మాట్లాడుతూ దేశంలోని ప్రముఖ ఐఐటీలో కంప్యూటర్ సైన్స్ చదవడమే తన లక్ష్యమని తెలిపారు. రోజుకు 8 నుంచి 12 గంటల వరకు పట్టుదలతో కష్టపడి చదవడం వల్లనే రాష్ట్ర స్థాయిలో మొదటి ర్యాంక్ సాధించానని తెలిపారు. పదో తరగతి, ఇంటర్మీడియట్లో మంచి మార్కులు సాధించానని, చిన్నప్పటి కూడా మంచి ర్యాంకులు సాధిస్తూ వచ్చానని పేర్కొన్నారు.

పలువురు అభినందనలు

ఎపి ఇఎపి సెట్ ఎంసెట్లో స్టేట్ ఫస్ట్ ర్యాంకు సాధించిన ఉమేష్ వరుణ్‌ను పలువురు ప్రముఖులు, రాజకీయ నాయకులు, అధికారులు అభినందించి

(మిగతా 6లో)



సమావేశంలో మాట్లాడుతున్న జడ్‌పి చైర్‌పర్సన్ ఉప్పాల హారిక

ప్రభుత్వ లక్ష్యాలను అధిగమించాలి

స్థాయీ సంఘాల సమావేశాల్లో జడ్‌పి చైర్‌పర్సన్ ఉప్పాల హారిక

ప్రజాశక్తి - కలెక్టరేట్ (కృష్ణా) : ప్రభుత్వ పథకాలను సకాలంలో ప్రజలకు అందజేసి నిర్ధేశించిన లక్ష్యాలను అధిగమించాలని జడ్‌పి చైర్‌పర్సన్ ఉప్పాల హారిక సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం జడ్‌పి చైర్‌పర్సన్ చాంబర్లో కష్ణాజిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఉప్పాల హారిక అధ్యక్షతన కష్ణా, ఎన్టీయార్, ఏలారు జిల్లాలకు సంబంధించి 1, 2, 3, 4, 5, 6, 7వ స్థాయి సంఘాల సమావేశాలు జరిగాయి. ముందుగా గ్రామీణాభివద్ధి 2వ స్థాయి సంఘ నోటీసును జడ్‌పి సిఇఒ జ్యోతిబసు చదివి వినిపించారు. జిల్లా గ్రామీణాభివద్ధి సంస్థ, నీటి యాజమాన్య సంస్థ, ప్రగతి, జిల్లా గహ నిర్మాణ శాఖలు, జిల్లా ఉపాధి కార్యాలయం, జిల్లా పరిశ్రమల కేంద్రం, వికలాంగులు, వయోవద్ధుల సంక్షేమ, జిల్లా పంచాయతీరాజ్ శాఖల్లో జరిగిన ప్రగతి గురించి చర్చించారు. పరిశ్రమల శాఖపై జరిగిన సమీక్షలో చైర్‌పర్సన్ మాట్లాడుతూ కొత్తగా పరిశ్రమలు స్థాపించే వారిని ప్రోత్సహించాలన్నారు. తద్వారా ఉపాధి అవకాశాలు పెరిగి ఆర్థికంగా (మిగతా 6లో)

ఒకే పోస్టుకు ఇద్దరు

తప్పులతడకగా ఉపాధ్యాయుల బదిలీ కౌన్సెలింగ్

పోస్టు లేని పాఠశాలలకు పోస్టింగ్‌లు

వెబ్ ఆప్షన్లో తీవ్ర లోపాలు

ప్రజాశక్తి - కృష్ణాప్రతినిధి

జాయినింగ్ రిపోర్టు ఇవ్వడానికి వెళ్లిన పాఠశాలల్లో పోస్టు ఖాళీ లేదని సమాధానం....ఒకే పోస్టుకు ఇద్దరొచ్చారు, ఎవరిని చేర్చుకోవాలో మీరే చెప్పండని మరో పాఠశాల ప్రధానోపాధ్యాయుని ప్రశ్న...ఇవన్నీ ఉపాధ్యాయ బదిలీల్లో చోటుచేసుకున్న లోపాలను ఎత్తి చూపుతున్నాయి. ఖాళీలేని పాఠశాలల్లో పోస్టులకు, ఒకే పోస్టుకు ఇద్దరిని బదిలీ చేస్తూ ఇచ్చిన ఉత్తర్వులతో సీనియారిటీ, పాయింట్లు ఎక్కువ ఉన్న తమకు తీరని అన్యాయం జరిగిందని కొందరు ఉపాధ్యాయులకు వాపోతున్నారు. పోస్టింగ్ ఉత్తర్వుల్లో చోటుచేసుకున్న లోపాలను చక్కదిద్దే పేరుతో బుధవారం నిర్వహించిన కౌన్సెలింగ్ తమకు ఎటువంటి ఊరట ఇవ్వలేదని చెబుతున్నారు. కైకలూరులోని ఓ పాఠశాలలో ఎనిమిదేళ్ల సర్వీసు పూర్తి చేసుకున్న ఓ ఉపాధ్యాయుడు సమీప పాఠశాలకు బదిలీకి వెబ్ ఆప్షన్ ఇచ్చారు. నాలుగో కేటగిరీలో 47.5 పాయింట్లతో ఉన్న సదరు ఉపాధ్యాయునికి సమీప పాఠశాలకు బదిలీ చేస్తూ జిల్లా అధికారులు ఉత్తర్వులిచ్చారు. పాఠశాలలో జాయినింగ్ రిపోర్టు ఇవ్వడానికి వెళితే పాఠశాలలో సంబంధిత పోస్టు లేదని తెలిసి నివ్వెర పోయారు. ముసునూరు మండలం వసపల్లి ఎంపియుపి, రెడ్డిగూడెం మండలం నక్కలగూడెం పాఠశాలల్లో ఖాళీ ఉన్న ఒకే పోస్టుకు ఇద్దరు ఉపాధ్యాయులను బదిలీ చేశారు. ఈ ముగ్గురు సమస్య మాత్రమే కాదు... ఇలా లోపాలు జరిగిన 14 స్కూల్ అసిస్టెంట్, 6 ఎస్‌జిటి, 2 ఎల్‌ఎఫ్‌ఎల్ పోస్టులకు జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో బుధవారం ఇంటర్వ్యూలు నిర్వహించారు. అయితే ప్రమోషన్లు, బదిలీలు పూర్తయిన తర్వాత మిగిలిన ఖాళీ పోస్టులను మాత్రమే సదరు ఉపాద్యాయులు కౌన్సెలింగ్‌లో కోరుకోవాలని అధికారులు సూచించారు. దీంతో తమకు సీనియారిటీ పాయింట్లు ఉన్నా కోరిన చోటుకు బదిలీ అయ్యే అవకాశాన్ని కోల్పోయామని కొందరు ఉపాధ్యాయులు ఆందోళన వ్యక్తం చేశారు. అధికారులు, వెబ్ ఆప్షన్లలో టెక్నికల్ లోపాల కారణంగా తాము ప్రస్తుతం నివాసముంటున్న ప్రాంతాలకు దూరంగా బదిలీ కావాల్సి వస్తోందని వాపోతున్నారు.

జాగ్రత్తలు తీసుకోవాలి

జె. లెనిన్‌బాబు, యుటిఎఫ్ కృష్ణా జిల్లా ప్రధాన కార్యదర్శి

బదిలీ జివో ప్రకారం చాలా తక్కువ కాల వ్యవధిని బదిలీ షెడ్యూల్‌గా నిర్ణయించారు. నెల రోజులు షెడ్యూల్ ఉంటే బదిలీలు సక్రమంగా జరిగి ఉండేవి. షెడ్యూల్ ప్రారంభమైన తర్వాత ఉన్నతాధికారుల నుంచి రకరకాల ఆదేశాలు రావడంతో సీనియారిటీ పాయింట్ల నిర్ణయం గందరగోళంగా మారింది. ఖాళీలను గుర్తించి ప్రదర్శించడంలో తప్పులు చోటు చేసుకున్నాయి. కొంతమంది ఉపాధ్యాయులు తీవ్రంగా నష్టపోయారు. రాబోయే కౌన్సెలింగ్‌లో ఇటువంటి తప్పులు జరగకుండా చూడాలి. మ్యాన్‌వల్ కౌన్సెలింగ్ ద్వారా బదిలీలు నిర్వహణకు చర్యలు తీసుకోవాలి.

మందకొడిగా ఇళ్ల పట్టాల పంపిణీ

సిఎం ఆదేశించినా రాజధానిలో పూర్తికాని ప్రక్రియ

లేఅవుట్లలో మౌలిక సదుపాయాల కల్పనలో జాప్యం

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

రాజధాని అమరావతి పరిధిలో గుంటూరు, ఎన్‌టిఆర్ జిల్లాలకు చెందిన 50,793 మంది పేదలకు ఇళ్ల పట్టాల పంపిణీ మందకొడిగా సాగుతోంది. గతనెల 26న ఇళ్ల పట్టాల పంపిణీని సిఎం జగన్ తుళ్లూరు మండలం వెంకటపాలెంలో ప్రారంభించారు. వారంలోగా పట్టాల పంపిణీని పూర్తి చేయాలని సిఎం జగన్ అదే రోజు అధికారులను ఆదేశించారు. వచ్చే నెల 8న ఇళ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేస్తానని, అప్పటికి తగిన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. కానీ సిఎం ఆదేశించి మూడు వారాలు దాటినా ఇప్పటి వరకు పట్టాల పంపిణీ పూర్తి కాలేదు. గత 20 రోజుల వ్యవధిలో కేవలం 30,500 మందికి పట్టాలను అందించినట్టు అధికార వర్గాలు తెలిపాయి. ఇంకా 20,293 మందికి పట్టాలు పంపిణీ చేయాల్సిఉంది. సిఆర్‌డిఎ పరిధిలోని ఆర్–5 జోన్‌తోపాటు గృహ నిర్మాణాలకు కేటాయించిన ఎస్–3 జోన్ భూముల్లో కూడా పేదలకు ఇళ స్థలాలు ఇచ్చేందుకు ప్రభుత్వం మొత్తం 25 లేవుట్లను ఏర్పాటు చేసింది. గుంటూరు జిల్లా పరిధిలో 11 లే అవుట్లలో 23,762 మంది, ఎన్‌టిఆర్ జిల్లా పరిధిలో 14 లేఅవుట్లలో 27,031 మందికి స్థలాలు ఇవ్వాలని నిర్ణయించారు. ఇందుకోసం 80 వేల హద్దురాళ్లు తెప్పించారు. మొదటి దశలో ఆర్–5 జోన్‌లో లేఅవుట్లలో కొన్నింట్లో కనీస మౌలిక వసతులు పూర్తికాకపోవడం వల్ల కూడా పట్టాల పంపిణీలో జాప్యం జరుగుతున్నట్టు తెలిసింది. ఆర్–5 జోన్లో కాకుండా అదనంగా ఎస్–3 జోన్‌లో తీసుకున్న 268 ఎకరాలకు సంబంధించిన లే అవుట్ల నిర్మాణం పూర్తికాలేదు. దీంతో దాదాపు 8 వేల మందికి ఇళ్ల స్థలాల పంపిణీ పూర్తి కాలేదని తెలిసింది. వీరిలో ఎన్‌టిఆర్, గుంటూరు జిల్లాకు చెందిన లబ్ధిదారులు ఉన్నారు. మాస్టర్ ప్లాన్ ఎస్–3 జోన్ పరిధిలోని బోరుపాలెం, పిచ్చుకలపాలెం, అనంతవరం, నెక్కలు గ్రామాల్లో పేదలకు ఇళ్ల స్థలాల నిమిత్తం తీసుకున్న 268 ఎకరాలలో లే అవుట్ల ఏర్పాటు పూర్తికాకపోవడం వల్ల ప్లాట్లను సిద్ధం చేయడంలో, లబ్ధిదారులను లేఅవుట్ల వద్దకు తీసుకురావడంలో జాప్యం జరుగుతోంది. మొత్తం 25 లేఅవుట్ల పరిధిలో 232 కిలో మీటర్ల పొడవున గ్రావెల్ రోడ్డు నిర్మాణం చేపట్టారు. ఇళ్ల స్థలాల్లో మౌలిక వసతుల కోసం రూ.700 కోట్లు, 50,793 మందికి ఇళ్ల నిర్మాణం నిమిత్తం రూ.1280 కోట్లు కేటాయించినట్లు అధికారులు తెలిపారు. మొత్తం 25 జగనన్న కాలనీల్లో 50,793 మందికి ఇళ్ల నిర్మాణం చేపట్టాలని నిర్ణయించారు. ఇందుకోసం ప్రభుత్వం మూడు ఆప్షన్లను లబ్ధిదారులకు కేటాయించింది. మొదటి ఆప్షన్లో సొంతంగా ఇల్లు కట్టుకుంటే లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలో విడతల వారీగా రూ.1.80 లక్షలు జమచేస్తారు. రెండో ఆప్షన్‌గా ఇంటి నిర్మాణానికి కావాల్సిన మెటీరియల్ అందించడంతోపాటు కూలీల ఖర్చును బ్యాంకు ఖాతాలో జమ చేయనున్నట్టు అధికారులు తెలిపారు. మూడో ఆప్షన్‌గా ప్రభుత్వమే ఇల్లు నిర్మించి ఇవ్వడంగా పేర్కొన్నారు. అయితే ఇప్పటివరకు ఇళ్ల పట్టాల పంపిణీ పూర్తికాకపోవడం వల్ల ఇంకా ఆప్షన్ల ఎంపిక ప్రక్రియ ప్రారంభం కాలేదు.

రాజధాని ప్రాంతంలో ఆర్5 జోన్‌లో లేఔట్లు



నిత్యాన్నదానానికి విరాళం అందజేత

ప్రజాశక్తి-జగ్గయ్యపేట : మండలంలోని తిరుమలగిరి గ్రామంలో గల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్తానంలో జరుగుచున్న నిత్యాన్నదానానికి జగ్గయ్యపేట వాస్తవ్యులు ఇంటూరి జయగోపాల్, విజయలక్ష్మి దంపతులు రూ.10116 లు విరాలముగా అందజేశారు. దాతలకు శ్రీ స్వామి వారి ప్రసాదం, శేషవస్త్రములు అందజేసినట్లు జరిగినదని ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ పసుపులేటి రాధా సుబ్రహ్మణ్యేశ్వరరావు, ఆలయ సహాయకమిషనర్ మరియు కార్యనిర్వహణాధికారి ఎం కే టి ఎన్ వరప్రసాధ్ తెలిపారు.

మృతుడి కుటుంబ సభ్యులకు పరామర్శ

ప్రజాశక్తి- నందిగామ : నందిగామ పట్టణంలోని 9 వ వార్డు ముక్కపాటి నగర్ లో అందుగుల కుమారి కుమారుడు అందుగుల కిషోర్ (25) గత రెండు రోజుల క్రితం కీసర మున్నేరులో ప్రమాదవశాత్తు పడి మతి చెందడంతో బుధవారం నందిగామ శాసనసభ్యులు మొండితోక జగన్ మోహన్ రావు బుధవారం వారి నివాసానికి వెళ్లి ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు యార్లగడ్డ సత్యనారాయణ ప్రసాద్, గుడివాడ సాంబశివరావు, నెలకుదిటి శివ నాగేశ్వరరావు పాల్గొన్నారు .

పౌష్టికాహారం పంపిణీ

ప్రజాశక్తి -నందిగామ : నందిగామ పట్టణంలోని 3,4 వార్డుల్లో మహిళా అభివద్ధి శిశు సంక్షేమ శాఖ పిల్లల సర్వతోముఖాభివద్ధి కొరకు సమగ్ర శిశు అభివద్ధి సేవా పథకం(ఐ సి డి ఎస్) ద్వారా పిల్లలకు పోషకాహారం అందించే అమూల్యమైన 'జన భగీరధి' కార్యక్రమాన్ని కౌన్సిలర్స్ బిషేక్ ఖాలిక్‌బి, మారం అమరయ్య ఆధ్వర్యంలో స్థానిక మయూరి సెంటర్, భారత సెంటర్, చెరువు బజార్ అంగన్వాడి కేంద్రాలలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పిల్లలకు రాగి పౌడర్, బెల్లం, వేరుశనగ, చిక్కిలు, ఎండు ఖర్జూర, జొన్నపిండి, బియ్యం, అటుకులు తదితర బలవర్ధకమైన పోషక విలువలతో కూడిన పోషకాహారం అందించారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు, ఏసిడిపిఓ కష్ణకుమారి, సూపర్వైజర్ కరుణకుమారి, ఏఎన్ఎం నాగమణి, కార్యకర్తలు లక్ష్మీ పద్మావతి, దుర్గా, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

ఓకేషనల్ జూనియర్ కాలేజీ ప్రారంభించడం అభినందనీయం

ప్రజాశక్తి-జగ్గయ్యపేట : పట్టణంలో పాతపేటగడ్డ వద్ద బుధవారం లైఫ్ స్కిల్స్ ఒకేషనల్ జూనియర్ కాలేజ్ ప్రారంభోత్సవంలో ముఖ్య అతిథులుగా టిడిపి జాతీయ కోశాధికారి, జగ్గయ్యపేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి శ్రీరాం రాజగోపాల్, మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీరాం సుబ్బారావు, శ్రీరాం జయ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాజగోపాల్ మాట్లాడుతూ జగ్గయ్యపేట పరిసర ప్రాంత విద్యార్థులకు ఉపాధి అవకాశాలను విస్తతంగా కల్పించే లైఫ్ స్కిల్స్ ఇంటర్మీడియట్ వత్తివిద్య కళాశాలను మన జగ్గయ్యపేటలో ప్రధమంగా ఏర్పాటు చేయటం ఈ ప్రాంత విద్యార్థులకు సువర్ణ అవకాశమని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రతినిధులు రంగాపురం నరసింహారావు, పెనుగొండ వెంకటరాజీవ్, తంగెళ్ల వెంకటేశ్వరరాజు, జల్లా తిరుపతిరావ్ను పాల్గొన్నారు.

రహదారి నిర్మాణ పనులు ప్రారంభం

ప్రజాశక్తి-జగ్గయ్యపేట : పట్టణంలోని 9వ వార్డు కష్ణానగర్, 25వ వార్డు కబెళ రోడ్డు నందు సుమారు రూ.40 లక్షలతో నిర్మించే రోడ్డు మరియు డ్రైనేజ్ పనులకు బుధవారం మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా రాఘవేంద్ర మాట్లాడుతూ పట్టణంలోని 9వ వార్డు నందు గాయత్రి ఆశ్రమం మరియు ఆర్టీవో ఆఫీసు రోడ్డు నందు ప్రతిరోజు వాహనాల రద్దీ ఎక్కువ ఉండడం, ఆ రోడ్డు నిర్మించి చాలా సంవత్సరాలు అయ్యి ఉండడం వలన ప్రస్తుతం రోడ్డు అంతా గుంటల మయంగా ఉండడం, దానికి తోడుగా తరచూ ప్రమాదాలు జరుగుచున్నాయని అక్కడి ప్రజలు శాసన సభ్యులు సామినేని ఉదయభానుకి నూతన రోడ్డు నిర్మించాలని కోరగా రోడ్డు నిర్మాణ పనులకు శంఖుస్థాపన చేసినట్లు తెలిపారు. మున్సిపల్ వైస్ ఛైర్మన్ తుమ్మల ప్రభాకర్, కౌన్సిలర్లు కర్ల శాంతకుమారి, పేరం సైదేశ్వరరావు, వైఎస్ఆర్సిపి నాయకులు కాశీ కిషోర్ పాల్గొన్నారు.

గ్రామ స్వరాజ్య భవనాలతో ప్రజలకు మేలు : ఎంఎల్ఏ

ప్రజాశక్తి-గంపలగూడెం : ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి గ్రామస్థాయిలో ప్రజల అవసరార్ధం నిర్మించిన భవన సముదాయంతో మేలు కలుగుతుందని తిరువూరు ఎమ్మెల్యే తెలిపారు. బుధవారం ఆయన గ్రామంలో నూతనంగా 68 లక్షలతో నిర్మితమైన గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రక్షణ నిధి మాట్లాడుతూ దేశంలోనే సరికొత్తగా వరవడిది జగన్మోహన్ రెడ్డి తెచ్చినట్లు పేర్కొన్నారు. ఈ వరవడితో గ్రామాల్లో పేద ప్రజలకు సమస్యలు ఉండవన్నారు. మొదటగా గడపగడపకు మన ప్రభుత్వంలో భాగంగా గ్రామంలో ఉత్సాహంగా పర్యటించారు. గడపగడపగా తిరుగుతూ ప్రభుత్వ పథకాలకు చెందిన కరపత్రాలను లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బొల్లె పోగు రేణుక, పిఏసిఎస్ అధ్యక్షులు ఆలపాటి ఉమామహేశ్వరరావు, ఉపసర్పంచ్ సంగీతం రాఘవయ్య, ఎంపీపీ గోగులముడి శ్రీలక్ష్మి, జడ్పిటిసి కోట శామ్యూల్ , అధికారులు, నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



భవనాలు ప్రారంభిస్తున్న ఎంఎల్ఏ రక్షణనిధి

కొండపల్లి అభివృద్ధికి కృషి : ఎంఎల్ఏ

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం : కొండపల్లి మున్సిపాలిటీ అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నట్లు మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాద్ పేర్కొన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని కోటయ్య నగర్‌లో సిమెంట్ రహదారి నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ అభివృద్ధి పనుల కోరకు రూ.50.05లక్షల నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. కొండపల్లిలో తాగునీటి ఎద్దడి సమస్య శాశ్వత పరిష్కారం కోసం జల్‌జీవన్ మిషన్ పథకం కింద నిధులు మంజూరు చేసినట్లు వెల్లండించారు. త్వరలోనే ఈ పనులు ప్రారంభం కానునట్లు తెలియజేశారు. అభివృద్ధి అనేది నిరంతర ప్రక్రియ అని తన హయంలో అవకాశం మేరకు నిధులు తెచ్చి సకాలంలో అభివృద్ధి పనులు పూర్తి చేయిస్తున్నట్లు తెలిపారు. ఇందులో స్థానిక ప్రజాప్రతినిధులు కొండపల్లి మున్సిపాలిటీ కౌన్సిలర్లు పాల్గొన్నారు.

అర్హులందరికీ ఇళ్ళపట్టాలు అందిస్తాం : ఎంఎల్ఏ

కొండపల్లి మున్సిపాలిటీలో అర్హులందరికీ ఇళ్ళపట్టాలు ఇచ్చామని ఇంకా అర్హతలు ఉన్న వారికి ఇళ్ళ స్థలాలు మంజూరు చేస్తామని మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్ పేర్కొన్నారు. కొండపల్లి అడవిక్వారీలో నివాసం ఉంటున్న 40 మందికి కొండపల్లి మున్సిపాలిటీలోని జగనన్న కాలనీలో స్థలాలు కేటాయిస్తూ బుధవారం కొండపల్లిలో ఇళ్ళపట్టాలను అందజేశారు.

16న మండల స్థాయి సెలక్షన్లు

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం : కొండపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలురు)లో 16న డాక్టర్ వైఎస్ఆర్ స్పోర్ట్స్ స్కూల్ మండల స్థాయిలో సెలక్షన్లు జరుగుతాయని ఇబ్రహీంపట్నం మండల విద్యాశాఖాధికారి పుష్పలత ఒక ప్రకటనలో తెలిపారు. ఇబ్రహీంపట్నం మండల అభివృద్ధి అధికారి మండలంలోని వ్యాయామోపాధ్యాయులతో ఏర్పాటు చేసిన సమావేశంలో విద్యార్థులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవల సినదిగా కోరారు. ఇందులో 30 మీటర్ల ఫ్లైయింగ్ షాట్ స్టాడింగ్ బోర్డు జంప్ 800 మీటర్ల రన్నింగ్ ఇత్యాది అంశాలలో సెలక్షన్లు ఉంటాయన్నారు. ఈ ఎంపికలో ఇబ్రహీంపట్నం మండలంలోని అన్ని గ్రామాలలో ప్రాథమిక పాఠశాలల 4,5 తరగతుల నుండి విద్యార్థులు పాల్గొనవచ్చునన్నారు. మండల స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను జిల్లాస్థాయిలో ఎంపికలకు పంపడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని ఆటల పట్ల ఆసక్తి ఉన్న విద్యార్థులు వినియోగించుకోవాలని కోరారు.

విద్యాకానుక కిట్లు పంపిణీ

ప్రజాశక్తి-రెడ్డిగూడెం : రెడ్డిగూడెం మండల కేంద్రం మెయిన్ స్కూల్‌లో వైస్ ఎంపీపీ చాట్ల రాబర్ట్ సర్పంచ్ మల్లాది రాణి, రాఘవాపురం ఎంపీపీ స్కూల్ లో రెడ్డిగూడెం ఎంపిటిసి సభ్యులు కుప్పిరెడ్డి వరప్రసాద్‌రెడ్డి, అలాగే రంగాపురం గ్రామ శివారు బూరుగగూడెం ఎంపీపీ పాఠశాలలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు రామినేని వీరస్వామినాయుడు విద్యార్థులకు జగనన్న విద్యాకానుక కిట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలను విద్యార్థులు ఉపయోగించుకోవాలని సూచించారు.

జగనన్న సంపూర్ణ పోషణ కిట్లు పంపిణీ

ప్రజాశక్తి-జగ్గయ్యపేట : పట్టణంలోని పలు వార్డులలో గర్భిణీలకు, బాలింతలకు సంపూర్ణ ఆరోగ్యం కోసం జగనన్న ఏర్పాటు చేసిన పోషణ కిట్లను మున్సిపల్ చైర్ పర్సన్ రంగాపురం రాఘవేంద్ర వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకర్‌లు అందచేశారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ రాఘవేంద్ర మాట్లాడుతూ ఈ పథకం ద్వారా రక్తహీనత, పౌష్టికాహార లోపంతో బాధపడుతున్న గర్భిణీలు, బాలింతలు, 6 నుంచి 72 నెలలలోపు పిల్లలకు పౌష్టికాహారం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ ఛైర్మన్ తుమ్మల ప్రభాకర్, వైఎస్ఆర్సిపి నాయకులు కాశీ కిషోర్, పూసల పుల్లారావు, దువ్వల రామకష్ణ, జార్జ్ తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి కొత్త రూట్లలో సిటీ సర్వీసులు

- ఎన్‌టిఆర్ జిల్లా ప్రజారవాణా అధికారి ఎం. యేసుదానం

ప్రజాశక్తి-విజయవాడ : ప్రయాణికుల సదుపాయం కోసం విజయవాడ నగరంలో కొత్తగా రెండు సిటీ బస్సులను కొత్త రూట్‌లో గురువారం నుంచి ప్రారంభిస్తున్నట్లు ఎన్‌టిఆర్ జిల్లా ప్రజారవాణా అధికారి యమ్. యేసుదానం తెలిపారు. ఈ మేరకు ఆయన బుధవారం ఒక ప్రకటన విడుదల చేస్తూ...రూట్ నెంబర్ 79 బి: కెఆర్ మార్కెట్ – కెఆర్ మార్కెట్ (వయా) సిటీ బస్ పోర్టు, బందర్ రోడ్డు, పోరంకి, నిడమానూరు, రామవరప్పాడు, గుణదల, సిటీ బస్ పోర్టు ప్రాంతాల్లో నూతన సర్వీసును నడపబడుతుందన్నారు. అలాగే రూట్ నెంబర్ 79ఇ: కెఆర్ మార్కెట్–కెఆర్ మార్కెట్ (వయా) సిటీ బస్‌పోర్టు, ఏలూరు రోడ్డు, గుణదల, రామవర్పాడు, నిడమానూరు, పోరంకి, బందర్ రోడ్డు, సిటీ బస్ పోర్టు ప్రాంతాల్లో ఈ సర్వీసును నడపబడుతుందన్నారు. 79ఇ సర్వీసు కెఆర్‌మార్కెట్ వద్ద ఉదయం 5.45, 7.40, 9.25, 11.10, మధ్యాహ్నం 01.20, 03.05, సాయంత్రం 04.50, 06.45 గంటలకు నడపబడు తుందన్నారు. అదే విధంగా ఈ బస్సు సర్వీసు నిడమా నూరు వద్ద పోరంకి వెళ్లే సమయాలు ఉదయం 6.35, 8.30, 10.15, 12.00, మధ్యాహ్నం 02.10, 03.55, సాయంత్రం 05.50, రాత్రి 07.35, 79 బి సర్వీసు ...కెఆర్ మార్కెట్ వద్ద ఉదయం 6.30, 8.25, 10.10, 11.55, మధ్యాహ్నం 02.05, 03.50, సాయంత్రం 05.35, రాత్రి 07.30 సమయాల్లో నడుస్తుందన్నారు. అదే విధంగా ఈ బస్సు సర్వీసు పోరంకి వద్ద నిడమానూరు వెళ్లే సమయాలు ఉదయం 7.20, 9.05, 10.50, 12.35, మధ్యాహ్నం 02.45, 04.30,సాయంత్రం 06.25, రాత్రి 08.10 సమయాల్లో ఈ సర్వీసు నడుస్తుందన్నారు. ఈబస్సులు ఉదయం 5.45 నుంచి రాత్రి 07.30 వరకు ప్రతి 45 నిమిషాలకు ఒక ట్రిప్పు చొప్పున 16 ట్రిప్పులు నడపబడుతాయన్నారు.

విజ్ఞానమా...విహారమా...!?

- కార్పొరేటర్ల టూర్‌పై పలు విమర్శలు
- టూర్ ముగించుకొని నగరానికి చేరిన కార్పొరేటర్ల బృందం
- 14 రోజులు, రూ.45 లక్షలకుపైగా ఖర్చు

ప్రజాశక్తి-విజయవాడ : విజ్ఞాన (విహార) యాత్రను ముగించుకొని కార్పొరేటర్ల బృందం బుధవారం రాత్రి 11 గంటల సమయంలో నగరానికి చేరింది. చివరి రోజున కలకత్తా నుంచి ఫ్లైట్‌లో హైదరాబాద్ చేరుకున్న ఈ బృందం అక్కడి నుంచి ట్రావెల్స్‌లో రోడ్డు మార్గం ద్వారా విజయవాడకు చేరుకున్నారు. అధికార, విపక్ష (టిడిపి) కార్పొరేటర్లు, కో-ఆప్షన్ సభ్యులు, మహిళా కార్పొరేటర్ల భర్తలు, ఇద్దరు అధికారులు, మరో ఇద్దరు ఆఫీసు సబార్డినేట్లు మొత్తం 53 మంది తరలి వెళ్లిన విషయం తెలిసిందే. అయితే వీరిలోని నలుగురు కార్పొరేటర్లు టూర్ మధ్యలోనే విజయవాడకు తిరిగి వచ్చినట్లు తెలిసింది. ఈ నెల 1 (గురువారం) హైదరాబాద్ నుంచి గౌహతి ఫ్లైట్‌లో చేరుకొని, అక్కడి కార్పొరేషన్‌ను సందర్శించి, నీటి శుద్ధి ప్లాంట్ నిర్వహణ, శానిటేషన్ తదితర అంశాలను పరిశీలించినట్లు కార్పొరేటర్ల బృందం తెలిపింది. అక్కడి నుంచి షిల్లాంగ్, చిరపుంజి, డార్జిలింగ్, కలకత్తా తదితర ఆరు కార్పొరేషన్లు, ఇతర నగరాలు, పలు పర్యాటక ప్రదేశాలు సందర్శించారు. అయితే తొలుత వీరి షెడ్యూల్‌లో పేర్కొన్న రెండవ ప్రోగ్రామ్ రోజున శని, ఆదివారాలు కావడంతో ఆయా నగరాలు, పట్టణాలు సందర్శించడానికి ముందస్తు అనుమతి తీసుకోనందున కొంత ఇబ్బంది పడినట్లు తెలిసింది. అంతేగాక ఒకటి, రెండు ప్రోగ్రామ్స్ రద్దు చేసుకున్నట్లుగా కూడా తెలిసింది.

విజ్ఞానమా...విహారమా...!? : కార్పొరేటర్ల బృందం టూర్ ఆది నుంచి వివాదాస్పందమవుతూనే సాగిందని తెలిసింది. సుమారు. 45 లక్షలకు పైగా విఎంసి ప్రజా ధనాన్ని మంచినీళ్ల ప్రాయంగా ఖర్చు చేసి, రెండు వారాల పాటు సమయాన్ని వెచ్చించి ఆయా నగరాలు, పర్యాటక ప్రాంతాలు పర్యటించి వచ్చినంత మాత్రాన నగరానికి లాభం ఏమిటని స్థానిక ప్రజలు ప్రశ్నిస్తున్నారు. జరిగిన వీరి టూర్‌లోని ....మీడియాకు పంపించిన సమాచారం ఆధారంగా ఆయా కార్పొరేషన్లలో మంచినీటి శుద్ధి కేంద్రాలు, శానిటేషన్ నిర్వహణ తీరును పరిశీలించడం, వాటిల్లో నడుస్తున్న పాలనా వ్యవహారాలను పరిశీలించినట్లు మొక్కుబడిగా మీడియాకు వెల్లడించిన విషయం తెలిసిందే. అయితే ఇది ఒక వైపున మాత్రమే...కానీ ఆది నుంచి చివరి వరకు విహార యాత్రగానే సాగినట్లు సమాచారం. ఈశాన్య రాష్ట్రాలలోని ప్రఖ్యాత గాంచిన ఆయా పర్యాటక ప్రదేశాలను చుట్టి వచ్చినట్లు తెలిసింది. అయితే కార్పొరేటర్ల బృందం పేర్కొన్నట్లు విజ్ఞాన యాత్రలో భారాలు లేని పాలన, పౌరసేవల్లో నూతన టెక్నాలజీ, వనరులు, అధికారుల మేధాశక్తిని వినియోగించి త్వరగా పౌరసేవలు ఆయా నగరాల్లో ఏ విధంగా అందిస్తున్నారు.. అంతేగాక మంచినీటి సరఫరా దగ్గర నుంచి శానిటేషన్, రహదారులు, విద్యుత్, విద్యా,వైద్యం తదితర మౌళిక వనరుల కల్పనలో ఆయా నగరాలు అనుసరిస్తున్న కొత్త కొత్త పద్ధతులు, ప్రయోగాలు, కొత్త ప్రాజెక్టుల ఏర్పాటు కోసం నిధుల లభ్యత దగ్గర నుంచివాటి నిర్వహణలో ప్రభుత్వాలు, స్థానిక కార్పొరేషన్ల పాత్ర ఏ విధంగా ఉందనే కోణం నుంచి విజయవాడ కార్పొరేటర్ల బృందం క్షుణ్ణంగా పరిశీలించడం కానీ, ఆదిశగా కనీస ప్రయత్నం చేసినట్లుగా కూడా లేదని తెలుస్తోంది.



ఘనంగా ప్రపంచ రక్తదాతల దినోత్సవం

ప్రజాశక్తి-యంత్రాంగం

ప్రపంచ రక్తదాతల దినోత్సవ వేడుకలు జిల్లాలోని పలు ప్రాంతాల్లో బుధవారం జరిగాయి. పలువురు ఉత్సాహంగా పాల్గొని రక్తదానం చేశారు. మచిలీపట్నం అర్బన్ : మచిలీపట్నం నగరంలోనూ, రూరల్ ప్రాంతాల్లో కూడా ప్రపంచ రక్తదాతల దినోత్సవ వేడుకలు జరిగాయి.


గుడివాడలో



గన్నవరంలో

గన్నవరం : 10వ బెటాలియన్ ఎన్ డి ఆర్ ఎఫ్ కొండపావులూరులో కమాండెంట్ జాహిద్ ఖాన్ ఆధ్వర్యంలో డాక్టర్ సతీష్ రోటరీ రెడ్ క్రాస్ బ్లడ్ సెంటర్, విజయవాడ (ఎపి) సహకారంతో బుధవారం రక్తదాన శిబిరం నిర్వహించారు. డాక్టర్ అరుణ్ కుమార్ యూనిట్ సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడారు. విస్తారమైన జనాభా మరియు వైద్య అత్యవసర పరిస్థితుల నేపథ్యంలో ఇలాంటి శిబిరాల ఆవశ్యకతను నొక్కి చెప్పారు. సామాజిక ప్రయోజనాల కోసం ఎన్‌డిఆర్ఎఫ్ వినయంగా పని చేస్తోందని ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. రక్తదానం ఆవశ్యకతను ప్రతి ఒక్కరూ గుర్తించి ఏడాదికోసారి రక్తదానం చేయడంవల్ల ఎంతోమంది ప్రాణాలు కాపాడేందుకు వీలుంటుందన్నారు. రక్తదాన శిబిరం సందర్భంగా, రక్తదాన అమృత్ మహోత్సవ్ గుర్తుగా ఈ యూనిట్‌లోని మొత్తం 60 మంది స్వచ్ఛందంగా రక్తాన్ని రోటరీ రెడ్‌క్రాస్ బ్లడ్ సెంటర్‌కు దానం చేశారు. ఈ సందర్భంగా రక్తదానం చేసి ప్రమాణం చేసిన సిబ్బందికి 10వ బిఎన్ కమాండెంట్ జాహిద్ ఖాన్ శుభాకాంక్షలు తెలిపారు. **గుడివాడ :** ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ గుడివాడ శాఖ ఆధ్వర్యంలో బుధవారం అంతర్జాతీయ రక్తదాన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. స్థానిక శ్రీరాంపురంపురంలోని వెలమ సంక్షేమ సంఘం కమ్యూనిటీ హాలులో 50 సార్లకు పైగా రక్తదానం చేసిన మాచర్ల రామకృష్ణ(ఆర్.కె), 43సార్లు చేసిన కె బాలమురళీకష్ణ(బాలు), 40 సార్లకు పైగా రక్తదానం చేసిన సాయన కష్ణార్జున, 25 సార్లు చేసిన షేక్ కాజాలను రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు ఘనంగా సత్కరించి, జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు మడకా ప్రసాద్, బవిరి శంకర్నాథ్, వివిధ స్వచ్ఛత సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.


మచిలీపట్నంలో

రక్తదాతలందరూ అభినందనీయులే

డాక్టర్ టి ఎస్ ఎస్ బాలాజీ

ప్రపంచ రక్తదాతల దినోత్సవాన్ని పురస్కరించుకుని కృష్ణాజిల్లా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ డాక్టర్ టి ఎస్ ఎస్ బాలాజీ మాట్లాడుతూ రక్తదానం ప్రాణ దానం చేస్తున్న స్వచ్ఛంద రక్త దాతలకు కతజ్ఞతలు తెలుపుకోవడం అందరి బాధ్యతన్నారు. సామాజిక బాధ్యతతో అత్యంత విలువైన రక్తాన్ని ఇచ్చి ఆపదలో వున్నవారని



ఆదుకుంటున్న అందరూ అభినందనీయులేనని చెప్పారు. రాష్ట్రంలో స్వచ్ఛంద రక్త దాతలను గుర్తిస్తూ, సేకరించిన రక్తాన్ని పేదలకు, ఆపదలో వున్నవారికి రెడ్ క్రాస్ సొసైటీ అందిస్తుందని తెలిపారు. ఒకరి రక్త దానంతో ఒకరికి ప్రాణం పోయటం పాత కాలపు మాటలని, ప్రస్తుతం ఒకరి రక్తదానంతో ముగ్గురి ప్రాణాలు కాపాడడం నూతన టెక్నిక్ అన్నారు. రెడ్ క్రాస్ సొసైటీ నిర్వహించే అత్యాధునిక బ్లడ్ బ్యాంకులలో సేకరించిన రక్తాన్ని ఎర్రరక్తకణాలు, ప్లాజ్మా, ప్లేట్ లెట్స్ అనే మూడు భాగాలుగా (కంపోనెంట్స్) విభజించి, భద్రపరచి, ఆపదలో ఉన్న ముగ్గురికి అందించటం జరుగుతుందన్నారు. తలసేమియా వ్యాధితో బాధపడే చిన్నారులకు ప్రతి 3 నెలలకు ఒక సారి రక్త మార్పిడి చేయాలని, ఇటువంటి పిల్లలకు రెడ్ క్రాస్ సొసైటీ ఉచితంగానే రక్తం అందిస్తోందన్నారు. దీన్ని అధిగమించేందుకు ఎన్ సి సి, ఎన్ఎస్ఎస్ విద్యార్థులకు బ్లడ్ గ్రూపింగ్ చేసి, బ్లడ్ గ్రూప్స్ తెలిపే కార్డులు అందచేస్తున్నామని అన్నారు.

చేగువేరా 95వ జయంతి

పెనమలూరు : విప్లవ వీరుడు చేగువేరా 95వ జయంతిని వైసిపి తాడిగడప మున్సిపాలిటీ పోరంకి సెంటర్లో డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించారు. డివైఎఫ్ఐ పెనమలూరు మండల కార్యదర్శి


మంచినీటిని పంపిణీచేస్తున్న డివైఎఫ్ఐ నాయకులు

పుసులూరి లక్ష్మినారాయణ పూలమాలవేసి నివాళులర్పించారు తదనంతరం పోరంకిసెంటర్లో ప్రజలకు రస్నా కలిపిన మంచినీళ్లు డివైఎఫ్ఐ కమిటీ వారు. పంపిణీ చేశారు. డివైఎఫ్ఐ పెనమలూరు మండల కార్యదర్శి ఉప్పాడ త్రిమూర్తులు మాట్లాడారు. ప్రపంచ మానవాళి విముక్తి కోసం అమెరికా సామ్రాజ్యవాద దోపిడీకి వ్యతిరేకంగా ఆఖరి క్షణం వరకు పోరాడిన ధీరుడు కోట్లాదిమంది యువత గుండెల్లో నిలిచిన విప్లవ జ్యోతి చేగువేరా అన్నారు. ఈ కార్యక్రమంలో విసం సోమశేఖర్, చాదరాసి పల్లి ప్రసాద్, తరిగొప్పుల లావణ్య, చిప్పా ఋగ్వేద్, కుప్పిలి తరుణ్. సిహెచ్ యశ్వంత్, కృష్ణ, దుర్గారావు, నరసయ్య, చాదరాసిపల్లి భవాని, వై.సరళ, పి సత్యనారాయణ, ఎం రోహిత్ కుమార్, సిహెచ్ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనులను పరిశీలించిన ఎపిడి

ప్రజాశక్తి-పెదపారుపూడి

పెదపారుపూడి మండలంలోని వానపాముల గ్రామంలో ఉపాధి పనులు జరుగుతున్న ప్రదేశాన్ని జిల్లా అసిస్టెంట్ ప్రాజెక్ట్


పనులను పరిశీలిస్తున్న ఎపిడి నాంచారయ్య

డైరెక్టర్ నాంచారయ్య బుధవారం పరిశీలించారు. అసిస్టెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ నత్త స్ఫూర్తి కూడా జువ్వనపూడి గ్రామంలో పనిచేస్తున్న ఉపాధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఏపీడీ మాట్లాడుతూ ఉపాధి పనుల్లో ఎలాంటి అవకతవకలు జరగకుండా చూసుకోవాల్సిన బాధ్యత మండల సిబ్బందిపై ఉందని ఆయన సూచించారు. ఈ విషయమై స్ఫూర్తి మాట్లాడుతూ మండలంలో 19 గ్రామ పంచాయతీలలో 97 పనులను గుర్తించి 3,060 మంది కూలీలతో చేయిస్తున్నామన్నారు. 15 మంది ఫీల్డ్ అసిస్టెంట్లు, మేస్త్రీల సహకారంతో పనులు చేయిస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్ రంగారావు, ఫీల్డ్ అసిస్టెంట్లు బాజీ బాబు, రాణి, తదితరులు పాల్గొన్నారు.

యాసం చిట్టిబాబుకు ఘన సన్మానం

ప్రజాశక్తి-అవనిగడ్డ

అంతర్జాతీయ రక్తదాతల దినోత్సవం సందర్భంగా చేయూత స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు యాసం చిట్టి బాబుకు టిడిపి ఆధ్వర్యంలో గాంధీ క్షేత్రంలో బుధవారం ఘన సన్మానం చేశారు గతంలో ఆంధ్రప్రదేశ్ గవర్నర్‌గా ఉన్న ఎన్ డి తివారి చేతుల మీదుగా చిట్టిబాబు అవార్డు కూడా అందుకున్నారు. అందువల్ల చిట్టిబాబును ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరూ రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని పలువురు నాయకులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా చిట్టిబాబును శాలువాలు పూలదండలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా అధికార ప్రతినిధి కొల్లూరు వెంకటేశ్వరరావు, అశ్వరావు పాలెం సర్పంచ్ పంద్రాజు, లంకమ్మ ప్రసాద్, ఘంటసాల రాజమోహనరావు, బండే రాఘవ, కర్ర సుధాకర్, బచ్చు రఘునాథ్, ప్రకాశం, దాసినేని శ్రీనివాసరావు, యలవర్తి చిన్న, మొగల్, మండలి రామ్మోహనరావు, లింగం బాబురావు, బర్మా శ్రీనివాసరావు, గుడివాక నరహరి, కూనపరెడ్డి చంద్రశేఖర్, గుంటూరు వినయ్, చెన్ను బాబూరావు, కంచర్ల ఆనంద్, నలకుర్తి వెంకటరావు, మహమ్మద్ ఖలీల్, కోట సాయి, నంబూరి వెంకటేశ్వరరావు, తండు గంగాధర్, బచ్చు మురళి, కాలం శ్రీనివాసరావు, గుడివాక మల్లికార్జునరావు తదితరులు పాల్గొన్నారు.


యాసం సూర్యారావును సత్కరిస్తున్న ప్రతినిధులు

పవన్ యాత్ర విజయవంతానికి పూజలు

కోడూరు : జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ చేపడుతున్న వారాహి యాత్ర విజయవంతం కావాలని కోరుతూ కోడూరు మండల జనసేన పార్టీ నేతలు మంగళవారం రాత్రి కోడూరులోని పలు దేవస్థానాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కోడూరు ప్రధాన సెంటర్లోని శ్రీ ఆంజనేయస్వామి దేవస్థానం, శ్రీదేవి భూదేవి సమేత శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి దేవస్థానం, శ్రీ గంగానమ్మ తల్లి దేవస్థానంలో పూజలు జరిగాయి.


అవనిగడ్డలో


కోడూరులో

జనసేన మండల అధ్యక్షులు మర్రే గంగయ్య, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి యర్రంశెట్టి దామోదర్‌రావు, ఉమ్మడి కృష్ణాజిల్లా జనసేన పార్టీ కార్యదర్శి కొండవీటి సునీత, పిట్టలంక గ్రామ సర్పంచ్ కనగాల వెంకటేశ్వరరావు, ఉప సర్పంచ్ బావి శెట్టి ప్రభాకర్ రావు, మండల పార్టీ ఉపాధ్యక్షులు తోట సోమశేఖర రావు ,జరుగు ఆదినారాయణ, పార్టీ నాయకులు కోట రాంబాబు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శులు బాసు శివప్రసాద్, పరిశె సుబ్రమణ్యం, కోట ప్రసాద్, కార్యదర్శులు బాదర్ల మల్లి, బడే రాజశేఖర్, పిట్టలంక వార్డ్ మెంబర్ కొల్లూరు కోటేశ్వరరావు, పార్టీ నేతలు చిట్టిప్రోలు సుబ్రహ్మణ్యేశ్వర రావు, అప్పికట్ల అంక బాబు, ఎంపిటిసి అభ్యర్థి దాసరి వెంకటకష్ణారావు,తోట కొండల రావు ,దోవాశ్రీను , మెడ పిచ్చయ్య, బత్తిన వీర బాబు, మురారి నాగేశ్వరరావు, భూపతి సాంబశివరావు పాల్గొన్నారు. **అవనిగడ్డ :** వైసిపి దుష్ట పరిపాలన అంతం కావడం కోసం జనసేన ప్రభుత్వాన్ని స్థాపించే లక్ష్యంతో పవన్ కళ్యాణ్ బుధవారం చేపట్టిన వరాహి యాత్ర విజయవంతం కావాలని అవనిగడ్డ, నాగాయలంక జనసేన పార్టీ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు బైక్ యాత్ర నిర్వహించారు. అవనిగడ్డ నాగాయలంక జనసైనికులు నాగాయలంక మండల పరిధిలోని రేమాల వారి పాలెం గ్రామంలోని ఆంజనేయస్వామి గుడి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి నాగాయలంక పురవీధుల్లో పాదయాత్ర చేశారు. మండల పార్టీ అధ్యక్షులు గుడివాడ శేషబాబు మాట్లాడారు. జిల్లా పార్టీ కార్యదర్శి గాజుల శంకర్రావు, సంయుక్త కార్యదర్శి పద్యాల వెంకటప్రసాద్, ఎంపిటిసి సభ్యులు బొప్పన భాను, కటికల వసంత్రాపాలెం ఉపసర్పంచ్ యా క టి నాగరాజు, లేపాక అంకారావు, కమ్మిలి సాయి భార్గవ, భోగిరెడ్డి నాగేశ్వరరావు, గౌస్ కాటమ, గుగ్గిలం అనిల్, చోడిశెట్టి రాఘవ, బొంతు ప్రకాష్, సనకా శేషు, మిరియాల సురేష్, ముమ్మారెడ్డి సురేష్, గుడివాక రామాంజనేయులు, మెకానిక్ కొండలు, తుంగల చరణ్ తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్యదర్శిగా రాఘవేంద్రరావు బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి-చల్లపల్లి

చల్లపల్లి పంచాయతీ కార్యదర్శిగా పేర్ని మాధవేంద్రరావు బాధ్యతలను బుధవారం చేపట్టారు. చల్లపల్లి పంచాయతీ కార్యదర్శి సుకుమార్ ఇతర ప్రాంతానికి బదిలీ కావడంతో ఆయన స్థానంలో నియమితులైన మాధవేంద్రరావు చల్లపల్లి పంచాయతీ కార్యదర్శిగా బాధ్యతలను చేపట్టారు. నూతనంగా బాధ్యతలను చేపట్టిన మాధవేంద్రరావును సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి, పంచాయతీ అధికారులు, సిబ్బంది, పాలకవర్గ సభ్యులు అభినందించారు.

బాధిత కుటుంబానికి టిడిపి చేయూత

ప్రజాశక్తి - మొవ్వ

మొవ్వ మండల పరిధిలోని భట్లపెనుమర్రులో అగ్నిప్రమాద బాధిత కుటుంబానికి టిడిపి నేతలు ఆర్థిక చేయూతనందించారు.ప్రమాదంలో సర్వస్వం కోల్పోయిన నడగల శ్రీనివాసరావు కుటుంబానికి టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు నన్నపనేని వీరేంద్ర రూ 10,000లు ,స్వర్ణలత రూ 5000లు ,పామర్రు నియోజకవర్గ ఇన్చార్జ్ వర్ల కుమార్ రాజా రూ 10000లు ఆర్థిక సాయం అందించి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. : జిల్లా తెలుగు యువత అధ్యక్షులు పెదపూడి ఆనంద్, టిడిపి మండల అధ్యక్షులు రామలింగేశ్వర రావు పాల్గొన్నారు.


ఆర్థిక సహాయాన్ని అందజేస్తున్న నాయకులు

యాక్టింగ్ చీఫ్ జస్టిస్‌ని కలిసిన బార్ అసోసియేషన్ గవర్నింగ్ బాడీ సభ్యులు

ప్రజాశక్తి-విజయవాడ : యాక్టింగ్ చీఫ్ జస్టిస్ గా బాధ్యతలు చేపట్టిన హైకోర్టు న్యాయమూర్తి ఆకుల శేష సాయిని బెజవాడ బార్ అసోసియేషన్ గవర్నింగ్ బాడీ సభ్యులు బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. బార్ అసోసియేషన్ గవర్నింగ్ బాడీ సభ్యులు, ప్రెసిడెంట్ కేబి సుందర్ గారు వైస్ ప్రెసిడెంట్ పుప్పాల శ్రీనివాస్, స్పోర్ట్స్ అండ్ కల్చరల్ సెక్రెటరీ పగడాల ఆంజనేయులు, బిబిఏ సీనియర్ న్యాయవాది , బార్ కౌన్సిల్ మెంబర్ చలసాని అజయ్ కుమార్ నూతనంగా నిర్మించిన కోర్ట్ భవన సముదాయంలో ఉన్న సమస్యలను ఈ సందర్భంగా యాక్టింగ్ చీఫ్ జస్టిస్ దృష్టికి తీసుకెళ్లారు. ఎ.సి సమస్య, త్రాగు నీరు,మైంటైనెన్స్ సమస్యలు త్వరలో పరిష్కరిస్తామని యాక్టింగ్ జస్టిస్ తెలిపినట్లు బార్ అసోసియేషన్ నేతలు ఒక ప్రకటన ద్వారా వివరించారు.

పౌష్టికాహారంతోనే ఆరోగ్యం



ప్రజాశక్తి-విజయవాడ : నవజీవన్ బాల భవన్ విజయవాడ వారి ఆధ్వర్యంలో పెజ్జోని పేటలోని నీతోడు మానసిక వికాస కేంద్రంలో హెచ్ఐవి బాధిత కుటుంబాలకు పౌష్టికాహారాన్ని బుధవారం పంపిణి చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన నవజీవన్ బాల భవన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ నీలం రత్న కుమార్ మాట్లాడుతూ పౌష్టికాహారంతోనే ఆరోగ్యం అని మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉందన్నారు. ప్రతిఒక్కరు ఆరోగ్యాన్ని పెంపొందించుకోవడానికి మంచి ఆహారం అలవాట్లను ఏర్పరుచుకోవాలన్నారు. ప్రతి ఒక్కరికీ సహాయం చేయటం అలవాటు చేసుకోవాలన్నారు. జర్మనీ నుండి వచ్చిన వాలంటీర్ హన్నా మాట్లాడుతూ తాను 10 నెలలుగా నవజీవన్ బాల భవన్‌లో అన్ని విభాగాలు సందర్శించానని, నవజీవన్ బాల భవన్ బాలల అభివద్ధి కొరకు నిరంతరం శ్రమిస్తోందన్నారు. నవజీవన్ సేవలు బాగున్నాయన్నారు. ఫాదర్ రమేష్, వికాస కేంద్రం క్లినికల్ సైకాలజిస్ట్ సిస్టర్ షీలా నికోలస్, ప్రోగ్రామ్ మేనేజర్ జి శేఖర్‌బాబు తదితరులు మాట్లాడారు. సైకాలజిస్ట్ జి అనూష,కోఆర్డినేటర్స్ యండి వసంతకుమారి పాల్గొన్నారు.

ఎన్‌టిటిపిఎస్‌లో రక్తదాన శిబిరం




ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం : జిల్లా ఎయిడ్స్ కంట్రోల్ వారి ఆధ్వర్యంలో డాక్టర్ నార్లతాతారావు తాపవిద్యుత్ ఉత్పాదన కేంద్రం జూన్ 14 వరల్డ్ బ్లడ్ డోనార్స్‌డే సందర్భంగా రక్తదాన శిబిరము మరియు అవగా హనా సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ముఖ్య అతిధి జిల్లా కలెక్టర్ యస్ ఢిల్లీరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అన్ని దానములలో కెల్లా రక్తదానం మిన్న ఆపదలో ఉన్న ఒక వ్యక్తికి ప్రాణం నిలబెట్టడానికి రక్తం ఎంతోగానో దోహదపడుతుందన్నారు. రక్తదాన శిబిరంలో 50 మంది ఉద్యోగులు మరియు కాంట్రాక్టు కార్మికులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డియమ్‌హెచ్‌ఓ ఎమ్ సుహాసిని చీఫ్ ఇంజనీర్ పి నవీన్‌గౌతమ్, అడిషనల్ డి యమ్ హెచ్‌ఓ డాక్టర్ జె ఉషారాణి, పర్యవేక్షక ఇంజనీర్ కెవి రాజారావు, టివి భాస్కరరావు, వాసుదేవరావు పాల్గొన్నారు.


యాసిడ్ దాడిలో గాయపడిన మహిళకు ఐద్వా పరామర్శ

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్శిటీ : ఏలూరుకు చెందిన యాసిడ్ దాడిలో గాయపడి చికిత్స పొందుతున్న మహిళలను నగరంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఐద్వా ఆధ్వర్యంలో పరామర్శించి మెరుగైన వైద్యం అందించాల్సిందిగా కోరారు. ఏలూరులో జరిగిన సంఘటనతో మెరుగైన చికిత్స కోసం నగరంలోని ప్రభుత్వ ఆసుపత్రికి బుధవారం తీసుకువచ్చారు. దీనితో బాధితురాలిని బుధవారం ఉదయం ఐద్వా రాష్ట్ర కార్యదర్శి రమాదేవి, జిల్లా కార్యదర్శి శ్రీదేవి పరామర్శించారు. దాడికి జరిగిన సంఘటన గురించి అడిగి తెలుసుకున్నారు. అలాగే మెరుగైన వైద్యం అందించాల్సిందిగా ఆసుపత్రికి వైద్యులను కోరారు.

సిపిఎం సీనియర్ నాయకులు వెంకటేశ్వరరావు మృతి



నివాళులర్పిస్తున్న బాబురావు, తదితరులు



వెంకటేశ్వరరావు (ఫైల్)

ప్రజాశక్తి - వన్‌టౌన్ : విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలోని పెజ్జోనిపేట ప్రాంతంలోని ప్రజానీకానికి సేవలు అందించిన కామ్రేడ్ పిన్నిబోయిన వెంకటేశ్వరరావు (77) అనారోగ్యంతో బుధవారం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో తుది శ్వాస విడిచారు. ఆయనకు ముగ్గురు కుమార్తెలు వున్నారు. కుమారుడు కొద్ది కాలం క్రితమే మరణించాడు. వెంకటేశ్వరరావు మరణ వార్త తెలియగానే సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సి.హెచ్. బాబురావు, రాష్ట్ర నాయకురాలు ఎం.శ్రీదేవి, పార్టీ ఎన్.టి.అర్ జిల్లా కార్యదర్శి డి.వి.కష్ణ, పశ్చిమ నగర కార్యదర్శి, 50వ డివిజన్ కార్పొరేటర్ బోయి సత్యబాబు, 34, 35 డివిజన్ల పార్టీ నాయకులు ఎ.రోశయ్య, డా.వామాక్షారావు, హనుమంతరావు, నారాయణ తదితరులు ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి ఆయన భౌతిక కాయాన్ని సందర్శించారు. ఆయన భౌతిక దేహాన్ని పెజ్జోని పేటలోని కోపెలవారి వీధిలో ఆయన నివాసానికి తరలించారు. అక్కడ ఆయన భౌతిక కాయాన్ని సందర్శించి, పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. వారి కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలియజేశారు. సిటీ కాంగ్రెస్ నాయకులు మీసాల రాజేశ్వరరావు, స్థానిక మాజీ కార్పొరేటర్ సుభాషిణి, సి.పి.ఎం సెంట్రల్ సిటీ కార్యదర్శి భూపతి రమణ, పార్టీ ఈస్ట్ సిటీ నాయకులు, మురహరి తదితరులు ఆయన భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. పార్టీలో ఆయన చురుకుగా పనిచేసే వారు. పేజ్జోనిపేట ప్రాంతంలో ఇంటింటికీ పార్టీ కార్యక్రమాలను తీసుకెళ్లేవారు. రెగ్యులర్‌గా కరపత్రాలు ప్రజలకు ఇచ్చేవారు. 'ప్రజాశక్తి' దినపత్రికను పాఠకులకు చేర్పించటంలో ప్రత్యేక కషి చేసేవారు. పార్టీలో చేరిన నాటినుండి ఐదు దశాబ్దాలకు పైగా ఎన్ని ఇబ్బందులు వచ్చినా. అనారోగ్యంతో వున్నా కూడా తుది శ్వాస వరకు పార్టీలోనే పని చేశారు. నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడి వున్నారు. ఆ రోజుల్లో రిక్షా వర్కర్స్ యూని యన్‌ను రైల్వే స్టేషన్ కేంద్రంగా ఏర్పాటు చేయటానికి సహాయపడ్డారు. గన్నవరం మండలం ముస్తాబాదలో గురువారం ఉదయం 10 గంటలకు అంతిమయాత్ర జరుగుతుందని కుటుంబ సభ్యులు తెలిపారు.

మంచినీటి సమస్యను పరిష్కరించాలని నిరసన



ఖాళీ బిందెలతో నిరసన తెలియజేస్తున్న మహిళలు

ప్రజాశక్తి - భవానీపురం : విజయవాడ నగరానికి అతి సమీపంలో ఉన్న వైయస్సార్ కాలనీలో గత కొద్ది రోజులుగా మంచినీరు సరఫరా సరిగా లేక స్థానిక ప్రజలు అనేక ఇక్కట్లకు గురవుతున్నారు. విషయం తెలుసుకున్న ఐద్వా పశ్చిమ సిటీ ఆధ్వర్యంలో బుధవారం వైఎస్సార్ కాలనీ వాసుల మంచినీటి సమస్యను పరిష్కరించాలని స్థానిక మహిళలతో కలిసి ఖాళీ బిందెలతో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ నిరసన కార్యక్రమాన్ని ఉద్దేశించి ఐద్వా జిల్లా కార్యదర్శి కె. శ్రీదేవి, పశ్చిమ నగర కార్యదర్శి గాదె ఆదిలక్ష్మి మాట్లాడుతూ అసలే ఎండాకాలం, మండుతున్న ఎండలకు తోడు వైఎస్సార్ కాలనీలో మంచినీటి సమస్య తలెత్తడం బాధాకరమన్నారు. నగరానికి కూతవేటు దూరంలో వున్న ఈ వైఎస్సార్ కాలనీలో నీటి ఎద్దడిద నెలకొనటం అధికారుల పనితీరుకు నిదర్శనమన్నారు. కాలనీలో మంచినీటి సమస్యను వెంటనే పరిష్కరించాలని, మంచినీరు పంపిణీ చేసే సమయాలను పెంచాలని, అప్పటివరకు వాటర్ ట్యాంకుల ద్వారా మంచినీటిని అందించాలని కోరారు. లేనిపక్షంలో స్థానికులతో కలిసి ఐద్వా కార్యక్రమాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఐద్వా పశ్చిమ నగర సహాయ కార్యదర్శి స్వప్న, డివిజన్ నాయకులు సాధమ్మ, లక్ష్మి, తోట నాగమణి, రవి, స్వామి, వీరయ్య పాల్గొన్నారు.



గౌస్ మొహిద్దీన్‌ను ఆశీర్వదిస్తున్న మంత్రి, ఎమ్మెల్యే

ఎన్‌టిఆర్ జిల్లా వక్ఫ్‌బోర్డు చైర్మన్ కార్యాలయం ప్రారంభం

ప్రజాశక్తి - వన్‌టౌన్ : స్థానిక వన్‌టౌన్ కాళేశ్వరరావు మార్కెట్ సమీపంలో గల ఇందాద్ ఘర్ బిల్డింగ్ నందు ఎన్టీఆర్ జిల్లా వక్ఫ బోర్డు అధ్యక్షులు గౌస్ మొహిద్దీన్ కార్యాలయాన్ని ఉప ముఖ్యమంత్రి, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్‌బి.అంజద్ బాషా, మాజీ మంత్రి, విజయవాడ పశ్చిమ శాసనసభ్యులు వెలంపల్లి శ్రీనివాసరావు బుధవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో శాసనమండలి సభ్యులు ఎండి.రుహుల్లా ,మేయర్ రాయన భాగ్యలక్ష్మి, ఐడీసీసీ ఛైర్మెన్ బండి నాగేంద్ర పుణ్యశీల, విశ్వ బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ తోలేటి శ్రీకాంత్, జైన్ వెల్ఫేర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మనోజ్ కొఠారి, కాపు కార్పొరేషన్ ఛైర్మెన్ అడపా శేషు, గౌడ కార్పొరేషన్ ఛైర్మెన్ ఎం.శివరామకష్ణ, ఎంఎఫ్‌సి చైర్మన్ షేక్ ఆసిఫ్, రాష్ట్ర వక్ఫ్ బోర్డు డైరెక్టర్ షేక్ ఖాజా, జిల్లా వక్ఫ్ బోర్డు ఉపాధ్యక్షులు షేక్ సుభాని పాల్గొన్నారు.

కర్నాటి రామమోహనరావుకు ఘన నివాళి

ప్రజాశక్తి-విజయవాడ : ప్రముఖ సీనియర్ న్యాయ కోవిదులు, బెజవాడ బార్ అసోసియేషన్‌కు మార్గదర్శకులు, ఎందరో జూనియర్స్‌కు ఆదర్శ ప్రాయులు అయిన కర్నాటి రామమోహనరావు 82వ జయంతి సందర్భంగా బెజవాడ బార్ అసోసియేషన్ సభ్యులు, న్యాయవాదులు బుధవారం అసోసియేషన్ హాలులో బుధవారం ఘనంగా నివాళులు అర్పించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు. బెజవాడ బార్ అసోసియేషన్‌కు, న్యాయవాదుల అభివృద్ధికి రామమోహనరావు చేసిన సేవలను అసోసియేషన్ సభ్యులు ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. అసోసియేషన్ ప్రెసిడెంట్ కెబి సుందర్, ఉపాధ్యక్షులు పి శ్రీనివాస్, సభ్యులు, న్యాయవాదులు పాల్గొన్నారు.





నిర్మాణ రంగ సమస్యల పరిష్కారానికి కృషి

- **బిల్డర్స్ అసోసియేషన్ చైర్మన్ అత్తలూరి**

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : నిర్మాణ రంగంలో ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని బిల్డర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఆంధ్రప్రదేశ్ వైస్ ఛైర్మన్ అత్తలూరి నాగమల్లేశ్వరరావు అన్నారు. ఎం.జి. రోడ్డులోని హెూటల్ మినర్వా గ్రాండ్ నందు బుధవారం సాయంత్రం బిల్డర్స్ అసోషియేషన్ ఆఫ్ ఆఇండియా అమరావతి సెంటర్ జనరల్ బాడీ సమావేశం జరిగింది. ఈకార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ నిర్మాణ రంగంలో పలు సమస్యలు ఉన్నాయని, వాటిని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు అసోసియేషన్ కృషఙ చేస్తుందన్నారు. అలాగే నిర్మాణ రంగంకు అనుబంధంగా ఉన్న మెటీరియల్, ఇతర ఉత్పత్తుల ధరలు రోజు రోజుకూ పెరిగిపోతున్నాయని వాటిని కూడా తగ్గించే విధంగా చేయాలని ప్రభుత్వంకు వినతిపత్రం ఇచ్చే విధంగా కృషి చేయనున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమానికి ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రెసిడెంట్ అట్లూరి భాస్కరరావు అధ్యక్షత వహించగా, అమరావతి ఛాప్టర్ చైర్మన్ టి.పానకాలరావు, ప్రదాన కార్యదర్శి బిఎస్‌కె పట్నాయక్ ఫలువురు పాల్గొన్నారు.

ఉమేష్ వరుణ్‌కు అభినందనలు

ప్రజాశక్తి -నందిగామ : ఏపీ ఎంసెట్లో స్టేట్ ఫస్ట్ ర్యాంక్ సాధించిన ఉమేష్ వరుణ్ ను కాకతీయ అపోలో విద్యాసంస్థల డైరెక్టర్ రవీంద్రనాథ్ సన్మానించారు. నందిగామ ప్రాంతానికి గొప్ప పేరు ప్రతిష్ట లు తీసుకొచ్చిన వరుణ్ కు ఇంకా మంచి భవిష్యత్తు ఉండాలని మన ప్రాంతానికి ఇంకా మంచి పేరు తీసుకురావాలని రవీంద్రనాథ్ కోరారు. తల్లిదండ్రులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

ఎపి శాక్స్ సాంబశివరావుకు కలెక్టర్ అభినందన

ప్రజాశక్తి - వన్‌టౌన్ : ఏపీ శాక్స్ కెడిఎల్ ఓఏ ట్రక్కర్స్ ప్రాజెక్టు మేనేజర్, భవానీపురం హౌసింగ్‌బోర్డు నివాసి వి.వి.సాంబశివరావు బ్లడ్ డొనేషన్ క్యాంపుల నిర్వహణలో అతని సేవలకు గుర్తింపుగా ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు అభినందించి అవార్డు, జ్ఞాపికను అందచేశారు. బుధవారం ఇబ్రహీంపట్నంలో ప్రపంచ రక్తదాన దినోత్సవం సందర్భంగా జరిగిన ఓ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు చేతుల మీదుగా సాంబశివరావు ప్రశంసపత్రం, జ్ఞాపిక అందు కున్నారు. ది కష్ణా డిస్ట్రిక్ట్ లారీ ఓనర్స్ అసోసియేషన్ జిల్లాలో అత్యధికంగా రక్తదాన శిబిరాలు నిర్వహించడం ముదావహమని, రెండోసారి ఇందుకు ఎంపికయినట్లు పేర్కొన్నారు. రక్తదానం, దాని ప్రాధాన్యత గూర్చి ప్రజల్లో అవగాహన కల్పించి వేలాది మందితో రక్తదానం చేయించడంలో తన ప్రత్యేకతను చాటుకొంటున్న సాంబశివరావు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు, జ్ఞాపికలు అందుకోవడం వరసగా ఇది రెండోసారి కావడంతో సాంబశివరావుకు యాజమాన్యం, సహచర సిబ్బంది అభినందనలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ సుహాసిని, అదనపు వైద్యారోగ్య అధికారిణి డాక్టర్ ఉషారాణి తదితరులు పాల్గొన్నారు.



కలెక్టర్ ఢిల్లీ రావు చేతుల మీదుగా ప్రశంసాపత్రం, జ్ఞాపికను అందుకుంటున్న సాంబశివరావు

ఉపాధి పనుల కల్పనలో జిల్లాకు ద్వితీయస్థానం : కలెక్టర్

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

కృష్ణాజిల్లాలో ఉపాధి హామీ పథకం కింద 2023-24 సంవత్సరంలో 70 లక్షల పని దినాలు కల్పన లక్ష్యం కాగా, కేవలం రెండున్నర నెలల్లో 42.28 లక్షల పని దినాలు కల్పించి రాష్ట్రంలో రెండో స్థానంలో నిలిచామని జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి బుధవారం తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి జగనన్నకు చెబుదాం, గడపగడపకు మన ప్రభుత్వం, గృహ నిర్మాణం, రీసర్వే, ఖరీఫ్ ప్రణాళిక అమలు అంశాలపై సమీక్షించారు. కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొని వివిధ అంశాలపై జిల్లా ప్రగతి సీఎంకు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఉపాధి హామీ పథకం క్రింద పని దినాల కల్పనలో మాత్రమే కాకుండా రోజువారీ సరాసరి వేతనం రూ.250.91 సాధించి జిల్లా రెండో స్థానంలో నిలిచిందన్నారు. జిల్లాలో ఇప్పటివరకు గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించిన 205 సచివాలయల పరిధిలో 838 పనులు గుర్తించగా, మంజూరు చేసిన 794 పనుల్లో 696 పనులు ప్రారంభమయ్యాయన్నారు. 670 పురోగతిలో ఉన్నాయన్నారు. ప్రభుత్వ ప్రాధాన్యత భవనాల నిర్మాణ ప్రగతికి సంబంధించి జిల్లాలో రూ.151 కోట్లతో నిర్మాణం చేపట్టిన 387 గ్రామ సచివాలయం భవనాలలో 171 పూర్తి, రూ.82.40 కోట్లతో చేపట్టిన 378 ఆర్బీకే భవనాల్లో 100 పూర్తి, రూ.47 కోట్లతో చేపట్టిన 268 హెల్త్ క్లినిక్ భవనాలలో 67 పూర్తి కాగా, రూ.10 కోట్లతో 53 బల్క్ మిల్క్ కూలింగ్ యూనిట్లు, రూ.24 కోట్లతో 150 డిజిటల్ లైబ్రరీలు నిర్మిస్తున్నామన్నారు. జగనన్నకు చెబుదాం కార్యక్రమం క్రింద 1902 కాల్ సెంటర్‌కు జిల్లాకు సంబంధించి గ్రీవెన్స్ 1935 వచ్చాయని, వీటిల్లో 1358 పరిష్కారమయ్యాయన్నారు. గృహ నిర్మాణ ప్రగతికి సంబంధించి రాష్ట్రవ్యాప్తంగా 5 లక్షలు, జిల్లాలో 19,043 గృహాల నిర్మాణం లక్ష్యంగా పెట్టుకోగా, 15,641 నిర్మాణాలు పూర్తి చేసి 82 శాతం సాధించామన్నారు. వైఎస్సార్ జగన్ అన్న భూహక్కు భూ రక్ష పథకం కింద జిల్లాలో మొదటి దశలో 100 గ్రామాల్లో రీ సర్వే పూర్తికాగా 1,31,000 సరిహద్దు రాళ్ళ ఏర్పాటు చేశామన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా ఎస్పీ పి జాషువా, ఎఎస్పి ఆర్.శ్రీహరిబాబు, సిపిఒ వై.శ్రీలత, కె ఆర్ ఆర్ సి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ బి.శివ నారాయణ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి పద్మావతి, పంచాయతీరాజ్ ఎస్ఇ విజయ కుమారి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కలెక్టర్ పి.రాజాబాబు, పక్కన ఎస్‌పి జాషువా

నీట్ ఫలితాల్లో విఎస్ సెయింట్ జాన్స్‌కు ఉత్తమ ర్యాంకులు

ప్రజాశక్తి-గన్నవరం

అందరూ మనస్సులో సానుకూల ఆలోచనలను పెంపొందించుకోవాలని స్థానిక విఎస్ సెయింట్ జాన్స్ మాధ్యమికోన్నత పాఠశాల ప్రిన్సిపాల్ రెవరెండ్ బ్రదర్ సంతోష్ కుమార్ అన్నారు. నీట్ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థుల అభినందన కార్యక్రమం బుధవారం స్కూలులో జరిగింది. ఈ సందర్భంగా సంతోష్‌కుమార్ మాట్లాడుతూ విజయాలు సాధించిన వ్యక్తుల గురించి వారు విజయం సాధించడానికి శ్రమించిన విధానం గురించి తెలుసుకోవాలన్నారు. ప్రతిఒక్కరూ తమలోని బలాలు, బలహీనతలను గుర్తించాలన్నారు. బలహీనతలను అధిగమించడానికి కృషి చేయాలన్నారు. విజయం కూడా భయపడి దగ్గరకు చేరేలా పట్టుదలతో కృషి చేయాలన్నారు. అప్పుడే లక్ష్యాన్ని చేరుకోవడం తేలికవుతుందన్నారు. ఇదే విషయాన్ని తాము మాటల్లో కాకుండా చేతల్లో తమ విద్యార్థుల ద్వారా నిరూపించామన్నారు. నీట్ పరీక్షా ఫలితాల్లో తమ విద్యార్థి హీరారేష్మిలి జాతీయ స్థాయిలో 427 (కేటగిరి) ర్యాంకును సాధించారన్నారు. మా పాఠశాలలో ప్లస్ టూ విద్యార్థిని మరోమారు అద్భుత ప్రభంజనాన్ని సృష్టించిందన్నారు. నీట్ 2023లో హిరా రేష్మికి 98.96 శాతం మార్కులు వచ్చాయన్నారు. అదే మార్గంలో అశోక చక్రవర్తి 96.43 శాతం, హృదయాక్షిత 93.681 శాతం సాధించి సెయింట్ జాన్స్ కీర్తి కిరీటాన్ని జాతీయ స్థాయిలో మరోసారి రెపరెపలాడించారన్నారు. కళాశాల ప్రారంభించిన మొదటి బ్యాచ్ నుండి ఘనవిజయాలు సాధించడం అనవాయితీగా మారిందన్నారు. ఇంతటి ఘన విజయానికి సరైన ప్రణాళిక, క్రమశిక్షణాయుతమైన కార్యశీలతయే కారణమన్నారు. దీక్షాదక్షులైన అధ్యాపకుల కృషి కూడా ఉందన్నారు. హిరారేష్మికి ఎల్‌కెజి నుంచి తమ పాఠశాలలో చదవడం మరో విశేషమని వెల్లడించారు. ఈ విజయానికి కారకులైన కళాశాల అధ్యాపక బృందం, విద్యార్థులు, తల్లిదండ్రులను పాఠశాల ప్రిన్సిపాల్, పాఠశాల సీనియర్ బ్రదర్స్ రెవరెండ్ బ్రదర్. సిజె.థామస్, రెవరెండ్ బ్రదర్ జిమ్మీ కురియోకోస్, రెవరెండ్ బ్రదర్ బి.జోసఫ్, రెవరెండ్ బ్రదర్ జయబాలన్, ఉపాధ్యాయులు అభినందించారు.



ర్యాంకులు సాధించిన విద్యార్థులను అభినందిస్తున్న సంతోష్‌కుమార్

కుంచె వెంకటేశ్వర్లుకు ఘన సత్కారం

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు

స్థానిక వెలుగు సిసిగా పనిచేసి బదిలీపై వెళున్న కుంచె వెంకటేశ్వర్లును బుధవారం వెలుగు మండల సమాఖ్య కార్యాలయం వద్ద ఘనంగా వీడ్కోలు సభను ఏర్పాటు చేశారు. ఆయనకు పెడన బదిలీ కావడంతో ఆయన ఎంతో కాలంగా వడ్లమన్నాడు, కవుతరం, వేమవరం, చిన్నగొన్నూరు, పలు గ్రామాల్లో వెలుగు సిసిగా బాధ్యతలు నిర్వహించి డ్వాక్రా మహిళ ఆర్థిక అభివద్ధికి ఎంతగానో కృషి చేశారని పలువురు పేర్కొన్నారు. డ్వాక్రా మహిళల సమస్యల పరిష్కారానికి కృషిచేశారని అభినందించారు. బదిలీపై వెళ్లటం బాధాకరంగా ఉందని పేర్కొనానౖఉ. ఏపీఎం ఒ.సాంబమూర్తి, వెలుగు మిత్రలు, డ్వాక్రా మహిళలు, సీసీలు డ్వాక్రా మహిళలు శాలువాలతో కుంచె వెంకటేశ్వర్లును ఘనంగా సత్కరించారు.



కుంచె వెంకటేశ్వర్లును సత్కరిస్తున్న వెలుగు సిబ్బంది

ప్రతినెలా ప్రైవేటు ఆస్పత్రుల్లో తనిఖీలు : గీతాబాయి

ప్రజాశక్తి - మచిలీపట్నం అర్బన్

డైరెక్టర్ ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ ఆదేశాల మేరకు ఇకపై ప్రతినెలా జిల్లాలోని ప్రయివేటు ఆసుపత్రులు తనిఖీ చేయడం, నివేదికను ప్రభుత్వానికి పంపుతామని కృష్ణాజిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారిణి డాక్టర్ జి.గీతాబాయి తెలిపారు. బుధవారం వైద్య అధికారుల బృందంతో నగర పరిధిలోని ఆంధ్రా హాస్పటల్స్, వెంకట రామా హాస్పిటల్, ప్రైవేటు ఆసుపత్రులు, ప్రైవేటు ల్యాబుల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. సమీకృత వ్యాధుల నిఘా కార్యక్రమంలో భాగంగా ఇంటిగ్రేటెడ్ డిసీజ్ సర్వైలెన్స్ ప్రోగ్రాం, సమీకృత ఆరోగ్య సమాచార వేదిక ఇంటిగ్రేటెడ్ హెల్త్ ఇన్ఫర్మేషన్ ప్లాట్ ఫామ్, ప్రైవేట్ ఆస్పత్రులలో నమోదు చేసే ఆన్‌లైన్ ప్రక్రియలను పరిశీలించారు. ప్రతిరోజూ ఆన్‌లైన్‌లో వివరాలు అప్లోడ్ చేయాలని ఆదేశించారు. ఆసుపత్రుల్లో లింగ నిర్ధారణ పరీక్షలు చట్టం అమలు తీరును అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గీతాభాయి మాట్లాడుతూ సంక్రమిత వ్యాధులు, భారత ప్రభుత్వంచే నోటిఫై చేయబడిన వ్యాధులు వివిధ స్థాయిలో ఐహెచ్‌ఐపి పోర్టల్లో నమోదు చేయాల్సిన ఆవశ్యకత ఉందని తెలిపారు. ప్రతిరోజూ ఐహెచ్‌ఐపి పోర్టల్లో పి ఫామ్, ఎల్ ఫామ్ విడివిడిగా నింపాలన్నారు. నోటిఫైడ్ వ్యాధులైన మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా, ట్యూబర్క్యులోసిస్, మ్యుకార్ మైకోసిస్, రేబిస్, టైఫాయిడ్ వ్యాధులపై ప్రభుత్వానికి సమాచారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్‌సిడి ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ రత్నగిరి, జిల్లా ఎపిడిమాలజిస్ట్ డాక్టర్ మహేష్, హెల్త్ ఎడ్యుకేటర్ బి.రాజేంద్ర కుమార్, జిల్లా కమ్యూనిటీ మొబిలైజర్ వేల్పూరి తారక రామారావు తదితరులు పాల్గొన్నారు.



తనిఖీల్లో భాగంగా డాక్టర్‌తో మాట్లాడుతున్న గీతాభాయి



వినతిపత్రాన్ని అందజేస్తున్న నాయకులు

సిపిఎస్‌ను రద్దుచేయాలని అంబేద్కర్ విగ్రహానికి వినతి

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి ఒపిఎస్‌ను పునరుద్ధరించాలని డిమాండ్‌చేస్తూ ఎపిజిఇఎ జిల్లా అధ్యక్షులు పి.రాము ఆధ్వర్యంలో స్థానిక లక్ష్మి టాకీస్ సెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. ఉద్యమ కార్యాచరణలో భాగంగా ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు సంబంధించి అంబేద్కర్ రచించిన రూపొందించిన రాజ్యాంగ సూత్రాల ప్రకారంగా కల్పించిన రాయితీలు, ప్రయోజనాలు ప్రభుత్వం అమలు చేసేవిధంగా చూడాలని డిమాండ్ చేశారు. కాలానుగుణంగా ఎప్పటి డిఎ అప్పుడు మంజూరయ్యేలా చూడాలనీ, పిఆర్‌సి ప్రకారంగా అందాల్సిన ప్రయోజనాలు సకాలంలో అందేటట్టు చూడాలని డిమాండ్‌చేశారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి తోట వరప్రసాద్, జిల్లా ఉపాధ్యక్షులు మహేష్, సాయిరాం నాయక్, పవన్ కుమార్, శివరామకృష్ణ, మచిలీపట్నం తాలూకా ప్రెసిడెంట్ పరమేశ్వరరావు, ఆర్గనైజింగ్ కార్యదర్శి, సలీం,తాలూకా వైస్ ప్రెసిడెంట్లు రామ్ కుమార్, రవీంద్రబాబు, రవికుమార్, సహాయ కార్యదర్శులు శ్రీనివాసరావు, రత్నకుమారి, ఇద్రైతుల్లా, సుభాన్, ఏడుకొండలు, కృష్ణ, కిరణ్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

తేలప్రోలు ఉప సర్పంచ్‌కు వంశీ పరామర్శ

ప్రజాశక్తి-గన్నవరం

ఉంగుటూరు మండలం తేలప్రోలు గ్రామ ఉపసర్పంచ్ వింతా ఆదినారాయణ రెడ్డి(నాని) అనారోగ్యంతో సతీష్ గ్యాస్ట్రో హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నారు. గన్నవరం ఎమ్మెల్యే డాక్టర్ వల్లభనేని వంశీమోహన్ ఆసుపత్రికి వెళ్లి పరామర్శించారు. రెడ్డి ఆరోగ్య పరిస్థితిని డాక్టర్ జవ్వాజి సతీష్‌ని అడిగి తెలుసుకున్నారు.



ఆదినారాయణరెడ్డిని పరామర్శిస్తున్న ఎమ్మెల్యే వంశీ

ఘనంగా జన బాగిదారీ కార్యక్రమం

ప్రజాశక్తి-ఉయ్యూరు

పిల్లల జీవితంలో మొదటి ఆరు సంవత్సరాలు అత్యంత విలువైందని సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్ ప్రశాంతి అన్నారు. ఉయ్యూరు మండలం బోల్లపాడు గ్రామంలో బుధవారం జన భాగీ దారి కార్యక్రమం జరిగింది . గ్రామ వెల్ఫేర్ అసిస్టెంట్ ప్రశాంతి హాజరై మాట్లాడారు. ముందుగా అంగన్వాడీ కేంద్ర పరిధిలోని చిన్నారులు తల్లులు గ్రామస్తుల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంగన్వాడీ కేంద్రంలో పూర్వ ప్రాథమిక విద్యను పూర్తి చేసుకున్న చిన్నారులకు గ్రాడ్యుయేషన్ డే నిర్వహించి విద్యార్హత పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో సచివాలయ డిజిటల్ అసిస్టెంట్ ఫణి కుమార్, అంగన్వాడీ కార్యకర్తలు ఇందిర,జయ చింత, గామస్తులు తుమ్మూరు సంజీవరెడ్డి,నాగరాజు,సుజాత, మల్లేశ్వరి ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



ర్యాలీలో అంగన్వాడీ కేంద్రం పిల్లలు, ఉపాధ్యాయులు, సచివాలయ ఉద్యోగులు



సిఎం పర్యటనకు పటిష్ట ఏర్పాట్లు

ప్రజాశక్తి - గుడివాడ : ఈనెల 16న ముఖ్యమంత్రి గుడివాడ పర్యటనకు అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టర్ జిల్లా పోలీస్ అధికారి పి.జాషువ, అంతర్గత భద్రత అధికారులతో కలిసి ముందస్తు భద్రత సమన్వయం (ఏఎస్ఎల్) నిర్వహించారు. తొలుత వారు గుడివాడ మల్లాయపాలెంలో వైయస్సార్ జగనన్న నగర్ టిడ్ కో గహాల వద్ద హెలిపాడ్ ఎల్ 1, ఎల్ 2 వరుసలు, పగోడాలు పరిశీలించి బందోబస్తు ఏర్పాట్లపై పోలీసు అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం టిడ్కో గహాల వద్దకు చేరుకొని సి-29 బ్లాక్ లో జీ1, జీ8 డబల్ బెడ్ రూమ్ గహాలను పరిశీలించి లబ్ధిదారులను పరిమిత సంఖ్యలో జాబితా మేరకే అనుమతించాలని సూచించారు. తదనంతరం బహిరంగ సభ వద్దకు చేరుకుని వారు వేదిక గ్యాలరీల ఏర్పాట్లు పరిశీలించారు. స్పందన అర్జీలను స్వీకరించెందుకు ప్రత్యేకంగా కౌంటర్లను ఏర్పాటు చేయాలన్నారు. ఈ పర్యటనలో జిల్లా సంయుక్త కలెక్టర్ డాక్టర్ అపరాజిత సింగ్, అదనపు ఎస్పి శ్రీహరి రావు, టిడ్కో పిఓ చిన్నోడు, గుడివాడ బందరు ఆర్డీవోలు పద్మావతి, కిషోర్, గుడివాడ మున్సిపల్ కమిషనర్ మురళీకష్ణ, జిల్లా పరిశ్రమల అధికారి వెంకట్రావు, జిల్లా ఆర్ అండ్ బి అధికారి శ్రీనివాసు, ముడావిసి రాజ్యలక్ష్మి, డిటిసి సీతాపతి ఐ ఎస్ డబ్ల్యు డిఎస్పీలు రంగబాబు, శ్రీనివాసు, గుడివాడ డిఎస్పి శ్రీకాంత్ డిప్యూటీ కలెక్టర్ చైతన్య తదితర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

తెలుగు షార్ట్ ఫిల్మ్ పోటీల బ్రోచర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - విజయవాడ : తెలుగు షార్ట్ ఫిల్మ్ అసోసియేషన్ ఆధ్వర్యాన బుధవారం షార్ట్ ఫిల్మ్ పోటీల బ్రోచర్ ఆవిష్కరణ జరిగింది. బాలోత్సవభవన్ మూడో అంతస్తులో నిర్వహించిన మీడియా సమావేశంలో ఈ బ్రోచర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో తెలుగు షార్ట్ ఫిల్మ్ అసోసియేషన్ అధ్యక్షులు బికేఎన్ఎస్ ప్రసాద్, ప్రధానకార్యదర్శి డివి రాజు, కృష్ణాజిల్లా అధ్యక్ష కార్యదర్శులు అశోక్ ఆనంద్ కొప్పుల, డాక్టర్ యువరాజు, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఫ్లాష్ రామారావు, ఐజాక్ న్యూటన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2017 నుండి ఇప్పటివరకు ప్రతి సంవత్సరం షార్ట్ ఫిల్మ్ పోటీలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కరోనా సమయంలోనూ ఆన్‌లైన్లో పోటీలు నిర్వహించామని ప్రధాన కార్యదర్శి డివి.రాజు తెలిపారు. ఇప్పటివరకు విశాఖపట్నం, విజయవాడల్లో ఆరు వర్క్ షాపులు నిర్వహించామని చెప్పారు ఈ సంవత్సరం నిర్వహిస్తున్న పోటీల్లో కులవివక్ష, లైంగిక వేధింపులు, మద్యపానం, దూమపానం, భిన్నత్వంలో ఏకత్వం తదితర సమస్యలపై షార్ట్ ఫిల్మ్‌లను సెప్టెంబర్ 10వతేదీ లోపు పంపాలని కోరారు. తమకు అందిన వాటిలో 30 షార్ట్ ఫిల్మ్‌లను ఎంపిక చేసి ప్రదర్శిస్తామని చెప్పారు. వీటిలో ఐదు ఉత్తమ ఫిల్మ్‌లను



ఎంపిక చేసి ఒక్కో చిత్రానికి రూ.5 వేల చొప్పున నగదు అందిస్తామని తెలిపారు. స్పెషల్ జ్యూరీ అవార్డులను కూడా అందజేస్తామన్నారు. ఐదు చిత్రాలకు ఒక్కో చిత్రానికి రూ.1000 చొప్పున ఇస్తామని తెలిపారు. ఈ సంవత్సరం కొత్తగా రీల్స్ (షాట్స్) పోటీలను నిర్వహిస్తున్నామని, మొదటి బహుమతిగా రూ.3 వేలు, రెండో బహుమతిగా రూ.2 వేలు, మూడో బహుమతిగా రూ.1000 ఇస్తామని తెలిపారు. ఈ పోటీలకు సినీ ప్రముఖులు న్యాయ నిర్ణేతలుగా వ్యవహరిస్తారని తెలిపారు. వివరాలను త్వరలో తెలియపరుస్తామని, వివరాలకు 9391163508 సెల్ నెంబరులో సంప్రదించవచ్చని పేర్కొన్నారు.



విద్యుత్ బిల్లులపై నిరసన

ప్రజాశక్తి - విజయవాడ : మధురానగర్ బాబూజీ రోడ్‌లో విద్యుత్ బిల్లులు పెరుగుదలపై సిపిఎం ఆధ్వర్యంలో మహిళలు ధర్నా నిర్వహించారు. బిల్లుల పెరుగుదలకు కారణాలపై సిపిఎం నాయకులు కష్ణమూర్తి ప్రజలకు వివరించారు. ఇప్పటికైనా విద్యుత్ భారాలను తగ్గించాలని కోరారు. ఈ ధర్నాలో ఐద్వా నాయకులు రమ్య, శారద తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహం పనుల పరిశీలన


ప్రజాశక్తి - విజయవాడ : స్వరాజ్య మైదానంలో జరుగుతున్న అంబేద్కర్ కాంస్య విగ్రహ నిర్మాణ పనులను బుధవారం విఎంసి కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ పరిశీలించారు. పనుల్లో ఎటువంటి జాప్యం లేకుండా నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ పనులు నిర్వహించాలని క్వాలిటి కంట్రోల్ అధికారులను ఆదేశించారు.

మానవత్వానికి మరో రూపం రక్తదానం : కలెక్టర్ డిల్లీరావు

ప్రజాశక్తి - విజయవాడ : రక్తదానం చేయడంవల్ల అనారోగ్య సమస్యలు వస్తాయని, సమాజంలో ఉన్న అపోహలను తొలగించేలా ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా శాఖ అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు అన్నారు. ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా నగరంలోని కలెక్టరేట్ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో బుధవారం ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ అధ్యక్షులు, జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రెడ్‌క్రాస్ బ్లడ్ బ్యాంకుకు సహకరించిన నలంద డిగ్రీ కళాశాల, ఆంధ్ర లయోలా కళాశాల, శ్రీ దుర్గా మల్లేశ్వర సిద్ధార్థ మహిళ కళాశాల, కేబీఎన్ కళాశాలల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులకు, రక్తదాతలకు ప్రశంసా పత్రాలు, జ్ఞాపికలను కలెక్టర్ డిల్లీరావు అందజేశారు. ఈకార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ డాక్టర్ జి.సమరం, ఏడి యంఎస్‌హెచ్‌వో డాక్టర్ ఉషారాణి, భారతీయ స్టేట్ బ్యాంకు డిప్యూటీ జనరల్ మేనేజర్ రంగరాజన్ తదితరులు పాల్గొన్నారు.

రక్త దాతలు ప్రాణదాతలే

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : అంతర్జాతీయ రక్తదాతల దినోత్సవం సందర్భంగా ఇబ్రహీంపట్నంలోని నార్ల తాతారావు ధర్మల్ విద్యుత్ కేంద్రంలో బుధవారం ప్రభుత్వ



జనరల్ ఆసుపత్రి బ్లెడ్ సెంటర్ ఏర్పాటు చేసిన స్వచ్ఛంద రక్తదాన శిబిరాన్ని బుధవారం కలెక్టర్ డిల్లీరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ డిల్లీరావు మాట్లాడారు. ఈకార్యక్రమంలో డిఎంహెచ్‌వో డా. యం సుహాసిని, ఎన్‌టిటిపిఎస్ చీఫ్ ఇంజినీర్ పి నవీన్ గౌతమ్, డిఎస్పి మేహర్ బాబు, ఏడి యంఎస్ చో డా. ఉషారాణి, మెడికల్ ఆఫీసర్లు డా.రంజిత్, హెస్ఆర్ మేనేజర్ ఎంఎస్ సుశీల తదితరులు పాల్గొన్నారు.

మొదటిపేజీ తరువాయి



ఉమేష్‌ను సత్కరిస్తున్న మాజీ ఎంఎల్ఎలు శ్రీరాం తాతయ్య, తంగిరాల సౌమ్య

స్టేట్ ఫస్ట్ ర్యాంకర్ ఉమేష్‌కు అభినందనలు

సత్కరించారు. నందిగామ ఎంఎల్ఎ మొండితోక జగన్మోహనరావు ఆ విద్యార్థి ఇంటికి వెళ్లి అభినందించారు. శాలువాతో సత్కరించారు. విద్యార్థి తల్లిదండ్రులు చల్లా విశ్వేశ్వరరావు, దేవకీదేవి దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా ఎంఎల్ఎ మాట్లాడుతూ నందిగామకు చెందిన ఉమేష్ వరుణ్ రాష్ట్ర స్థాయిలో మొదటి ర్యాంకు సాధించడం హర్షణీయమన్నారు. గత నెలలో ప్రకటించిన తెలంగాణ ఎంసెట్ ఫలితాల్లోనూ స్టేట్ 3వ ర్యాంకు సాధించినట్లు గుర్తుచేశారు. తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చేలా చదువులో రాణించటం అభినందనీయమన్నారు. చదువు పట్ల ఎంతో ఆసక్తి, ఏదో సాధించాలనే తపన, శ్రమ, పట్టుదల ఉంటేనే ఇటువంటి ర్యాంకులు సాధించడం సాధ్యమవుతుందన్నారు. వరుణ్‌కు బంగారు భవిష్యత్తు ఉంటుందని, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాక్షించారు. విద్యార్థులంతా వరుణ్‌ను స్ఫూర్తిగా తీసుకొని చదువుల్లో రాణించాలని సూచించారు. అలాగే వరుణ్‌కు జగ్గయ్యపేట, నందిగామ మాజీ ఎంఎల్ఎలు శ్రీరామ్ రాజగోపాల్ (తాతయ్య), తంగిరాల సౌమ్య ఆ విద్యార్థి ఇంటికి వెళ్లి అభినందించి శాలువతో సత్కరించారు.

ప్రభుత్వ లక్ష్యాలను అధిగమించాలి

బలోపేతం అయ్యే అవకాశం ఉందన్నారు. ముద్రా పథకం ద్వారా ఎంతమంది చేనేత కార్మికులకు లబ్ధి చేకూర్చారని జిల్లా హ్యాండ్లూమ్, టెక్స్‌టైల్స్ అధికారి అప్పారావును ప్రశ్నించారు. ఎన్‌టిఆర్ జలసిరి పథకాన్ని వేసవి కాలంలో అమలు చేయడం ద్వారా నీటి నిల్వల స్థితిగతులు తెలుస్తాయన్నారు. అనంతరం వైస్ చైర్మన్ గరికిపాటి శ్రీదేవి అధ్యక్షతన వ్యవసాయ స్థాయీ సంఘ సమావేశం జరిగింది. పట్టు పరిశ్రమలు, ఉద్యానవన, పశుసంవర్ధక, మత్స్య, పౌర సరఫరాలు, సహకార, కష్ణా జిల్లా సహకార కేంద్ర బ్యాంకు లిమిటెడ్, ఆంధ్ర ప్రదేశ్ సూక్ష్మ సేద్య ప్రాజెక్ట్, అటవీ, వ్యవసాయ మార్కెటింగ్ శాఖల్లో జరిగిన ప్రగతిపై చర్చించారు. రైతులంతా ఈ-క్రాప్ బుకింగ్ చేసుకునే విధంగా అవగాహన కల్పించాలని పలువురు సూచించారు. వైఎస్సార్ యంత్ర సేవా పథకం ద్వారా రైతులకు యంత్ర పరికరాలతో సాగుపనులు త్వరగా ప్రారంభించాలని, ఆర్‌బికెల ద్వారా అవసరమైన విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉండేవిధంగా చర్యలు చేపట్టాలని జడ్‌పి చైర్‌పర్సన్ కోరారు. అనంతరం చైర్‌పర్సన్ అధ్యక్షతన విద్య, వైద్య స్థాయీ సంఘ సమావేశం,. జెడ్పీటీసీ సభ్యులు దుట్టా సీతారామలక్ష్మి అధ్యక్షతన మహిళ, శిశు సంక్షేమ స్థాయీ సంఘ సమావేశం, వైస్‌చైర్మన్ గుడిమళ్ల కష్ణంరాజు అధ్యక్షతన సాంఘిక సంక్షేమం స్థాయీ సంఘ సమావేశం, చైర్‌పర్సన్ అధ్యక్షతన ప్రణాళిక, ఆర్థిక స్థాయీ సంఘ సమావేశాలు నిర్వహించారు. ఈ సమావేశాల్లో ఆయా సంఘాల్లో సభ్యులుగా ఉన్న గూడూరు, ఘంటసాల జడ్‌పిటిసి సభ్యులు వేముల రంగబాబు, తుమ్మల మురళీకష్ణ, జడ్‌పి సిఇఒ జ్యోతిబసు, డ్వామా, హౌసింగ్ పీడీ జీవి సూర్యనారాయణ, జిల్లా వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ ఎన్.పద్మావతి, డీపీవో నాగేశ్వరనాయక్, డిఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ గీతాబాయి, డిఇఒ తాహేరా సుల్తానా, కష్ణా, ఎన్టీఆర్, ఏలూరు జిల్లాల అధికారులు పాల్గొన్నారు.

ఇప్పటి వరకు చెప్పాను...ఇక చర్యలే

జడ్‌పి చైర్‌పర్సన్ ఉప్పాల హారిక హెచ్చరిక

"సంవత్సరన్నరగా చెబుతున్నా.. అయినా అధికారుల తీరులో మాత్రం మార్పు రాలేదు.. ఇకపై చెప్పడాలు ఉండవు కాగితం మీద పెన్ను పెడతా" అంటూ జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఉప్పాల హారిక పలు శాఖల అధికారులను ఉద్దేశించి తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. బుధవారం జరిగిన స్థాయి సంఘాల సమావేశాల్లో ప్రజా ప్రతినిధుల ప్రోటోకాల్ ఉల్లంఘన విషయంలో ఆమె తీవ్రస్థాయిలో హెచ్చరించారు. ప్రభుత్వపరంగా జరిగే అభివద్ధి, సంక్షేమం, పలు పథకాల ప్రారంభోత్స కార్యక్రమాలపై తనకు, కొన్ని మండలాల్లో స్థానిక జడ్‌పిటిసిలకు సమాచారం ఇవ్వడం లేదని అధికారులపై మండిపడ్డారు. పలువురు జడ్పీటీసీలు ఫిర్యాదులు చేస్తున్నారని, ఇది మార్చుకోవాలని గత కొంతకాలంగా చెబుతున్నా ఎటువంటి మార్పు రాలేదన్నారు. ఇది సరైన పద్ధతి కాదన్నారు. ఇకపై ఇటువంటి ఘటనలు పునరావతమైతే కలెక్టర్, రాష్ట్ర స్థాయి అధికారులు, మంత్రులకు ఫిర్యాదు చేస్తానని హెచ్చరించారు.

అధికారుల గైర్హాజరుపై తీవ్ర అసహనం

జిల్లా పరిషత్ సమావేశాలకు జిల్లా అధికారులంతా తప్పని సరిగా హాజరు కావాలని, లేని పక్షంలో చర్యలు తప్పవని జడ్‌పి చైర్‌పర్సన్ హెచ్చరించారు. బుధవారం జరిగిన సమావేశాలకు కొన్ని శాఖల జిల్లా అధికారులు ఎటువంటి ముందస్తు సమాచారం లేకుండా గైర్హాజరు కావడం పట్ల ఆమె తీవ్ర అసహనం వ్యక్తం చేశారు.

గృహ నిర్మాణాల ప్రగతిపై లక్ష్యాలు సాధించాలి : కలెక్టర్

ప్రజాశక్తి - విజయవాడ : గహ నిర్మాణాలలో ప్రత్యేక అధికారులు, ఎంపిడివోలు, ఎఇ స్థాయిలో పర్యవేక్షణ చేయడంతో పాటు ప్రతిరోజూ సమీక్షించి గృహ నిర్మాణ పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ యస్. ఢిల్లీరావు అన్నారు. జిల్లాలో జగనన్న గహ నిర్మాణాలు, జగనన్న పాలవెల్లువ, జగనన్నకు చెబుదాం, జగనన్న విద్యా కానుక, వైఎస్సార్ బీమా, జిఎస్‌డబ్ల్యుఎస్, నాడు - నేడు పనుల ప్రగతి స్పందన అర్జీల పరిష్కారం పై స్థానిక కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి బుధవారం జిల్లా కలెక్టర్ యస్. ఢిల్లీరావు సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈకార్యక్రమంలో కలెక్టర్ ఢిల్లీరావు మాట్లాడారు.

చేప చిక్కేనా?

- నేటి నుంచి సముద్రంలో వేట పున:ప్రారంభం

- పోర్టు నిర్మాణ పనుల ప్రభావంతో చేపలు, ఇతర జీవులు చెదిరిపోతాయని పర్యావరణ ప్రభావ నివేదికలో వెల్లడి

ప్రజాశక్తి - కృష్ణాప్రతినిధి

మచిలీపట్నం పరిసర ప్రాంతాల్లోని సముద్ర తీరంలో జరుగుతున్న పోర్టు, ఫిషింగ్ హార్బర్ అభివృద్ధి పనుల ప్రభావం సముద్రపు వేటపై పడుతుందనే చర్చ మొదలైంది. పోర్టు నిర్మాణ సమయంలో బ్రేక్ వాటర్ అమరికలు తీరానికి దగ్గరగా ఉండే పడవల కదలికలను దెబ్బతీసే అవకాశాలున్నాయని, వీటితోపాటు పూడికతీయడానికి వినియోగించే డ్రెడ్జింగ్ యంత్రాల కారణంగా సముద్ర జీవులు, చేపలు తీరం నుంచి చెదిరి దూరంగా వెళ్లిపోతాయని పోర్టు నిర్మాణానికి సంబంధించి విడుదల చేసిన పర్యావరణ ప్రభావ అంచనా నివేదికలో స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో ఈ ఏడాది సముద్రపు వేట జీవనంగా బతికే మత్స్యకారుల ఆదాయానికి కొంత మేర గండి పడుతుందనే చర్చ సాగుతోంది.

ప్రతి ఏడాది ఏప్రిల్ 15 నుంచి జూన్ 14వ తేదీ వరకు 61 రోజులు సముద్రంలో చేపల వేటపై నిషేధం ఉంటుంది. దీనిలో భాగంగానే చేపలు, రొయ్యలు, పీతలు తదితర సముద్ర జీవుల పునరుత్పత్తికాలంగా నిర్ణయించి ఆ వ్యవధిలో ఎవరూ చేపల వేటకు వెళ్లడానికి వీలు లేకుండా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. గడువు ముగియడంతో సుదీర్ఘ విరామం తర్వాత మత్స్యకారులు గురువారం నుంచి సముద్రంలో చేపల వేటకు సిద్ధమవుతున్నారు. జిల్లాలో మెకనైజ్డ్ బోట్లు 117, మోటరైజ్డ్ బోట్లు 1500 ఉన్నాయి. 14 వేల మంది మత్స్యకారులు సముద్రంలో వేట సాగిస్తున్నారు. వేట నిషేధ సమయానికి సంబంధించి జిల్లాలోని 12,747 మంది మత్స్యకారులకు ఒక్కొక్కరికి రూ.10 వేల చొప్పున ప్రభుత్వం ఆర్థిక సాయం అందించింది. సముద్ర ఉత్పత్తుల లభ్యతపైనే ఈ కుటుంబాలు ఆధారపడి ఉన్నాయి. తీరంలో జరుగుతున్న అభివృద్ధి పనులతో సముద్ర జీవులు చెల్లాచెదురై వేటకు దొరికే, వలకు చిక్కే సముద్ర ఉత్పత్తులు తగ్గుతాయంటున్నారు. సుదూర ప్రాంతాలకు వెళ్లి వేట చేయడానికి బోట్లకు ఆయిల్, ఇతరత్రా ఖర్చులు పెరిగిపోతాయనే ఆందోళన మత్స్యకారుల్లో నెలకొంది.

19న చేనేత పరిరక్షణకు ధర్నా

ప్రజాశక్తి పెడన, గూడూరు

చేనేత పరిరక్షణ కోసం ప్రతి ఒక్క చేనేత కార్మికులు ఉద్యమానికి సిద్ధం కావాలని చేనేత ఐక్య



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న నాయకులు

కార్యచరణ కమిటీ పిలుపునిచ్చింది. పెడన గూడూరు రోడ్డులోని సర్వోదయ సొసైటీలో బుధవారం జరిగిన సమావేశంలో నాయకులు ఆందోళనకు పిలుపునిచ్చారు. చేనేత సమస్యల పరిష్కారాన్ని డిమాండ్‌చేస్తూ ఎపి చేనేత కార్మిక సంఘం, జాతీయ చేనేత ఐక్యవేదిక సంఘం, ఎపి చేనేత కార్మిక సంఘం (ఏఐటీయూసి అనుబంధం) రాష్ట్ర చేనేత జన సమాఖ్య, ఆంధ్రప్రదేశ్ చేనేత కాంగ్రెస్, ప్రజాతంత్ర చేనేత కార్మిక సంఘం. సంఘాల సంయుక్త ఆధ్వర్యంలో ఈ నెల 19న రాష్ట్రంలోని అన్ని కలెక్టర్ల కార్యాలయాల వద్ద ధర్నాలకు పిలుపునిస్తున్నామన్నారు. ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం అధ్యక్షులు కట్టా హేమ సుందర్‌రావు మాట్లాడుతూ పరిరక్షణకు, చేనేత మనుగడకు ప్రభుత్వాల సిద్ధం కావాలని కోరారు. చేనేత కార్మిక సంఘం రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు సజ్జా నాగేశ్వరరావు మాట్లాడుతూ ఉద్యమాలతోనే ప్రభుత్వాలు దిగొస్తాయన్నారు. ఉద్యమిస్తేనే చేనేత పరిశ్రమకు రావాల్సిన సాయం అందుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నేతన్నల నేస్తం కింద ఇచ్చే రూ.24 వేలుతో ఏ చేనేత కార్మికుడికి భోజనం ఖర్చుకు కూడా చాలదని విమర్శించారు. చేనేత కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి పిల్లలమర్రి నాగేశ్వరరావు మాట్లాడుతూ ఉద్యమాలకు సిద్ధమైన చేనేత కార్మికులను భయపెట్టే ఆలోచనలు, విధానాలు రాష్ట్ర ప్రభుత్వం మానుకోవాలన్నారు. లేదంటే రానున్న ఎన్నికలలో తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు. ఈ ఉద్యమానికి ప్రతి చేనేత కుటుంబాలు అండగా నిలవాలని కోరారు.అనంతరం చేనేత ధర్నా కరపత్రాన్ని ఆవిష్కరించారు. నేత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పంచల నరసింహారావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి కార్మిక సంఘం జిల్లా కార్యదర్శులు వాసా గంగాధర్ రావు, బుసం బాలసుబ్రహ్మణ్యం అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర చేనేత కార్మిక సంఘం సభ్యులు కోటేశ్వరరావు, పరమేశ్వరరావు, బల్ల గురు, రావూరి భాస్కరరావు, పడవల కోటిలింగం, జంపన చింతారావు, కుర్మా విఘ్నేశ్వరరావు, కట్ట మహేష్, బట్ట రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

సిఎం పర్యటనను విజయవంతం చేద్దాం

గుడ్లవల్లేరు ఎంపిడిఒ దారపు శ్రీనివాస్

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు

ఈనెల 16న రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి గుడివాడలో పర్యటించనున్న సందర్భంగా జరిగే సభను జయప్రదం చేయాలని గుడ్లవల్లేరు ఎంపిడిఒ దారపు శ్రీనివాస్



మాట్లాడుతున్న ఎంపిడిఒ దారపు శ్రీనివాస్

పిలుపునిచ్చారు. జన సమీకరణ కోసం స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో పీఎంఏవై- నవరత్నాలు–పేదలందరికీ ఇళు పథకం ద్వారా జి ప్లస్ 3 విధానంలో షేర్ వాల్ టెక్నాలజీతో 2,62,216 ఇళ్లను నిర్మిస్తున్నారన్నారు. జిల్లాలో నిర్మిస్తున్న మొత్తం ఇల్లు 13,712 కాగా అందులో ఒక్క గుడివాడ మల్లాయపాలెం లోని వైయస్సార్ జగనన్న నగర్ ఒకే చోట 8,912 ఇళ్లతో రాష్ట్రంలోనే అతిపెద్ద టిడ్కో లేఅవుట్ గా రూపుదిద్దుకుందన్నారు. ఈ నెల 16న సిఎం జగన్ ఈ టిడ్కో గహాలను లాంచనంగా ప్రారంభించి లబ్ధిదారులకు అందజేయనున్నారన్నారు. జిల్లా కలెక్టర్ రాజాబాబు నేతృత్వంలో రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు జిల్లా యంత్రాంగం ఏర్పాట్లు అన్ని ఏర్పాట్లు కట్టుదిట్టంగా చేస్తోందన్నారు. గుడ్లవల్లేరు మండలంలోని గ్రామాల నుంచి జన సమీకరణకు అధికారులు, ప్రజా ప్రతినిధులు సిద్ధం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో చిన్నగొన్నూరు సర్పంచ్ కోటప్రోలు నాగు, మండలంలోని గ్రామ, సచివాలయ కార్యదర్శులు, వెలుగు ఏపీఎం సాంబమూర్తి, వెలుగు మిత్రాలు, అంగన్వాడీ వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.

ప్రింట్,ఎలక్ట్రానిక్ మీడియా పాత్ర కీలకం : కలెక్టర్

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజలకు చేరువ చేయడంలో ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రసార మాధ్యమాలు ఎంతో కీలక పాత్ర



అక్రిడిటేషన్‌ను అందుకుంటున్న డిఎస్ఆర్‌వి ప్రసాద్

పోషిస్తున్నాయని జిల్లా కలెక్టర్ పి.రాజబాబు పేర్కొన్నారు. బుధవారం నగరంలోని కలెక్టరేట్ విసి హాలులో జిల్లా కలెక్టర్, జిల్లా పోలీసు సూపరింటెండెంట్ పి.జాషువాతో కలిసి జిల్లాలోని మీడియా ప్రతినిధులకు అక్రిడేషన్ కార్డులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం అనేక రకాల పథకాలను అమలు చేస్తోందన్నారు. ఆ పథకాలను సంబంధిత లబ్ధిదారులు అవగాహన చేసుకుని సద్వినియోగపరచుకునే ప్రక్రియలో మీడియా పాత్ర కీలకమన్నారు. గత నెల 31వ తేదీన 2023- 24 సంవత్సరానికి జిల్లాలోని వివిధ ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు జిల్లా మీడియా అక్రిడేషన్ కమిటీ అప్లికేషన్ కార్డులు మంజూరు చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు పోలీస్ అధికారి శ్రీహరి రావు జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి ఎం.వెంకటేశ్వర ప్రసాద్, మీడియా కమిటీ సభ్యులు శేషుబాబు, పైడేశ్వరరావు, గణేష్ బాబు, మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం

ప్రజాశక్తి-గూడూరు

గూడూరు మండలం మల్లవోలు గ్రామంలో ఇటీవల విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో జరిగిన అగ్నిప్రమాదంలో హమీదున్నిసా, రాఖీబ్, మస్తాన్ ల గృహాలు పూర్తిగా కాలిపోయాయి. బాధితులు కట్టు బట్టలతో మిగిలారు. వారికి బుధవారం పెడన నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ కాగిత కృష్ణ ప్రసాద్ ఆర్థిక సహాయం, బియ్యం, దుస్తులు అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ఆర్థిక సహాయాన్ని అందజేస్తున్న కాగిత కృష్ణప్రసాద్

అందరికీ వైద్యం అందించటమే ప్రభుత్వ లక్ష్యం : మంత్రి

ప్రజాశక్తి-పెడన

ప్రజలందరికీ వైద్యం అందుబాటులోకి తీసుకురావడమే లక్ష్యంగా డాక్టర్ వైఎస్సార్ హెల్త్ క్లినిక్‌లను ఏర్పాటు చేస్తున్నామని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్ అన్నారు. పెడన పట్టణంలోని ఒకటో వార్డులో రూ.95 లక్షల వ్యయంతో నిర్మాణం పూర్తి చేసుకున్న డాక్టర్ వైఎస్సార్ అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్‌ను బుధవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. పాత పైడమ్మ, కొత్త పైడమ్మ కాలనీల్లో నూతనంగా



ద్విచక్ర వాహనాన్ని అందజేస్తున్న మంత్రి జోగి రమేష్

ఏర్పాటు చేసిన విద్యుత్తు లైన్లను రాష్ట్ర గహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి డాక్టర్ జీ.గీతాబాయి, పెడన మున్సిపల్ చైర్ పర్సన్ బళ్ళా జ్ఞాన లింగ జ్యోత్స్న రాణి, వైస్ ఛైర్మెన్లు ఎం.డి. ఖాజా, బైలపాటి జ్యోతి, పెడన మున్సిపల్ కమిషనర్ బి.మహేంద్ర, ఎన్ హెచ్ ఎం ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ సి.సుదర్శన బాబు, హౌసింగ్ డిఈ ఏ.శ్రీనివాసరావు, కౌన్సిలర్లు, పార్టీ నాయకులు ఎం.రాజబాబు, కటకం ప్రసాద్, తలుపుల వెంకట కష్ణారావు, బండారు మల్లిఖార్జునరావు, నాగబాబు, స్థానిక ప్రజా ప్రతినిధులు, వైద్య సిబ్బంది, ఆశావర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

వికలాంగులకు మోటార్ వాహనాల పంపిణీ

రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్ వికలాంగులకు మూడు చక్రాల మోటార్ వాహనాలను పంపిణీ చేశారు. బుధవారం పెడన వ్యవసాయ మార్కెట్ ప్రాంగణంలో ఆయన ఆంధ్ర ప్రదేశ్ ప్రతిభావంతులు, వయోవృద్ధుల సహాయ సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. పెడన నియోజకవర్గ పరిధిలోని 11 మంది వికలాంగులకు రూ.10.45 లక్షల విలువైన మూడు చక్రాల స్కూటర్లను ఉచితంగా పంపిణీ చేశారు. పెడన మార్కెట్ యార్డ్ చైర్మన్ గరికపాటి చారుమతి రామానాయుడు, బంటుమిల్లి మార్కెట్ యార్డ్ చైర్మన్ కొల్లాటి గంగాధర్‌రావు, స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్లు కారుమంచి కామేశ్వరరావు, తిరుమాని శ్రీనివాసరావు, మునిసిపల్ ఛైర్మెన్ బళ్ళా జ్ఞాన లింగ జ్యోత్స్న రాణి, వైస్ చైర్మన్ మహ్మద్ ఖాజా, బైలపాటి జ్యోతి, ఫ్లోర్ లీడర్ కటకం ప్రసాద్, కౌన్సిలర్లు మెట్ల గోపి సిరివెళ్ల జయేష్, రాహితున్నిసా, కోమట్ల అనిల్, గరికముక్కు చంద్రబాబు, కొసనం కరుణ కుమారి, వీర్నాల మాధవరావు, జడ్పిటిసిలు సంగా మధుసూదన రావు, వేముల సురేష్ రంగబాబు, ఎంపీపీలు వెలివెల చినబాబు, కూనసాని గరుడ ప్రసాద్, విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ శాఖ ఏడీ వాడ్రేవు కామరాజు, పెడన మున్సిపల్ కమిషనర్ బి.మహేంద్ర, పార్టీ నాయకులు మల్లిశెట్టి.రాజబాబు, తలుపుల వెంకట కృష్ణారావు, బండారు మల్లికార్జునరావు, కొండవీటి నాగబాబు, సచివాలయాల కన్వీనర్ మతీన్ ఖాన్, స్థానిక ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

దివీస్ ఆధ్వర్యంలో జాబ్‌మేళా

ప్రజాశక్తి-కోడూరు

కోడూరులోని శ్రీ కోటరాఘవయ్య డిగ్రీ కళాశాలలో బుధవారం ఉమ్మడి గుంటూరు, కృష్ణ జిల్లాల వ్యాప్తంగా దివిస్ లేబరేటరీ ప్రయివేట్ లిమిటెడ్ వారు జాబ్ మేళాను నిర్వహించారు. ఈ సందర్భంగా కోట రాఘవయ్య డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ దేవనబోయిన కరుణ మాట్లాడుతూ45 మంది విద్యార్థులు (నిరుద్యోగ యువత) పాల్గొనగా వారిలో 18 మంది ఎంపిక అయ్యారన్నారు. ఎంపికైన 18



ఇంటర్వ్యూలు చేస్తున్న ప్రతినిధులు

మందిలో 9 మందికి ఆఫర్ లెటర్ కూడా అందించారన్నారు. మిగిలిన 9 మందికి ఒక వారంలో ఆఫర్ లెటర్ మెయిల్ రూపంలో ఎంపికైన అభ్యర్థులకు అందుతుందన్నారు. ఈ జాబ్ మేళాలో శ్రీ కోట రాఘవయ్య కళాశాలకు చెందిన 10 మంది విద్యార్థులు ఎంపికయ్యారన్నారు. ఎంపికైన విద్యార్థులకు కళాశాల కరస్పాండెంట్ కోట వెంకటేశ్వరరావు, గౌరవ సలహాదారులు కోట వెంకట సుబ్బారావు, దివిస్ లేబరేటరీ ప్రైవేట్ లిమిటెడ్ హెచ్ ఆర్ మేనేజర్ రామకృష్ణ, కళాశాల అధ్యాపక బృందం ప్రతినిధులు ప్రత్యేక అభినందనలు తెలిపారు.


లజ్జబండ డ్రెయిన్‌లో పూడిక తీయించాలి : టిడిపి

ప్రజాశక్తి-గూడూరు

గూడూరు మండలంలోని లజ్జ బండ డ్రెయినేజీ పూడిక తీయక పోతే రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటారని సుమారు 24 కిలోమీటర్ల పొడవునా 17 గ్రామాలను కలుపుకుంటూ పోయే ఈ డ్రైన్‌లో పూడిక తీసి రైతుల్ని ఆదుకోవాలని పలువురు టిడిపి నాయకులు కోరారు. బుధవారం వారు డ్రెయిన్‌ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో టిడిపి పెడన ఇన్‌ఛార్జి కాగిత కృష్ణ ప్రసాద్, కృష్ణాజిల్లా తెలుగు రైతు అధ్యక్షులు గోపు సత్యనారాయణ, కృష్ణాజిల్లా తెలుగు రైతు సోషల్ మీడియా కోఆర్డినేటర్ పామర్తి లక్ష్మణ్, గూడూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పోతన స్వామి, రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి గోపి నాగబాబు, జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు అన్నం హరి రామకృష్ణ, కట్ట మునేశ్వరరావు, ఎన్ ఎ బేగ్, బత్తిన వీరబాబు, తోట వేణు, బొర్రా శ్రీనివాసరావు, సిరివెళ్ల శ్రీను, పోతుల రాము, డొక్కు నాగరాజు, రావి సత్య నారాయణ, యర ప్రసాద్, బచ్చుల శ్రీను, బేతల స్వామి, గొరిపర్తి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



డ్రెయినేజిని పరిశీలిస్తున్న టిడిపి నాయకులు



ఈవోకు బంగారుహారాన్ని అందజేస్తున్న ఆర్‌ఎస్ బ్రదర్స్ నిర్వాహకులు

దుర్గమ్మకు బంగారుహారం సమర్పణ

- మరో ఇద్దరు దాతలు నానుతాడు, వెండి బిందె సమర్పణ

ప్రజాశక్తి - వన్‌టౌన్ : దుర్గమ్మకు తెలంగాణా రాష్ట్రం హైదరాబాద్‌లోని ఆర్.ఎస్. బ్రదర్స్‌కు చెందిన పి.వెంకటేశ్వర్లు శ్రీ అమ్మవారి అలంకారం నిమిత్తం 36.5 గ్రాములు బరువు గల బంగారు హారాన్ని ఆలయ కార్యనిర్వాహణాధికారి దర్భముళ్ల భ్రమరాంబను బుధవారం కలిసి దేవస్థానానికి విరాళంగా అందజేశారు. అలాగే మరో దాత అయిన తిరువూరుకు చెందిన సుబ్రహ్మణ్య శాస్త్రి, కుటుంబ సభ్యులు శ్రీ అమ్మవారి అలంకారం నిమిత్తం 32 గ్రాములు బరువు గల బంగారు నానుత్రాడు, 2 సూత్రాలను, అలాగే కొత్తూరుకు చెందిన మరో దాత బొర్రా వెంకటేశ్వరరావు మరియు కుటుంబ సభ్యులు 1332 గ్రాములు బరువు గల వెండి బిందెను ఆలయ కార్యనిర్వాహణాధికారి దర్భముళ్ల భ్రమరాంబని కలిసి దేవస్థానానికి విరాళంగా అందజేశారు. ఆలయ అధికారులు దాతల కటుంబ సభ్యులకు శ్రీ అమ్మవారి దర్శనం కల్పించగా, వేదపండితులు వేదాశీర్వచనం చేసి అమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం అందజేశారు. కార్యనిర్వాహణాధికారి వారితో పాటుగా ట్రస్ట్ బోర్డు సభ్యులు చింకా శ్రీనివాసులు, స్థానాచార్యులు విష్ణుభట్ల శివప్రసాద శర్మ, వైదిక సిబ్బంది మురళీధర్ శాస్త్రి ఉన్నారు.

శ్రీ గోసలైట్స్ మెడికల్ అకాడమీకి ర్యాంకులు

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : జాతీయ స్థాయిలో జరిగిన నీట్ - 2023 ప్రవేశ పరీక్షలో పోరంకిలోని శ్రీ గోసలైట్స్ మెడికల్ అకాడమి విద్యార్థులు జాతీయ స్థాయిలో ర్యాంకులు సాధించారని సంస్థ చైర్మన్ నరేంద్రబాబు అన్నారు. నగరంలోని హెూటల్ మిడ్‌సిటీ నందు జాతీయ స్థాయిలో నీట్ ర్యాంకులు సాధించిన విద్యార్థుల అభినందన సభ బుధవారం సాయంత్రం జరిగింది. ఈసందర్భంగా చైర్మర్ నరేంద్రబాబు జనరల్ ఇడబ్ల్యుఎస్ ఆలిండియా మొదటి ర్యాంకు, ఓపెన్ కేటగిరిలో రాష్ట్రంలో రెండవ ర్యాంకు సాధించినట్లు తెలిపారు. ఇరు తెలుగు రాష్ట్రాల్లో మూడవ ర్యాంకు, ఆలిండియా ఓపెన్ కేటగిరిలో 25వ ర్యాంకు సాధించినట్లు తెలిపారు. ఓపెన్ కేటగిరిలో లక్ష్మీ ప్రవర్ధన్ రెడ్డి 25వ ర్యాంకు, వేగేశ్న రోహిత్ వర్మ 61వ ర్యాంకు సాధించినట్లు తెలిపారు. విజయవాడ నగరంలోని ఒకే ఒక బ్రాంచితో సుమారు 3500 మంది విద్యార్థులతో, ఎవ్వరూ ఊహించని ఫలితాలను సాధించినట్లు తెలిపారు. 1000లోపు 22 మంది విద్యార్థులు ఆలిండియా ర్యాంకులు సాధించగా, 137 మంది విద్యార్థులు 600కిపైగా మార్కులు సాధించారన్నారు. 398 మంది విద్యార్థులు 550కిపైగా మార్కులు, 806 మంది విద్యార్థులు 520 మార్కులు , 983 మంది విద్యార్థులు 500కిపైగా మార్కులు సాధించినట్లు తెలిపారు. 1122 మంది విద్యార్థులు 480 మార్కులు, 1462 మంది విద్యార్థులు 450కిపైగా మార్కులు, 1890 మంది విద్యార్థులు 400పైగాఈ మార్కులు సాధించినట్లు తెలిపారు. నీట్ 2022 కటాఫ్ మార్కుల ప్రకారం చూస్తే ఈఏడాది 1350 మందికిపైగా విద్యార్థులు మెడికల్ సీటులు సాధిస్తారని అన్నారు. ఈసందర్భంగా ఆలిండియా స్థాయిలో 25వ ర్యాంకు సాధించిన లక్ష్మీ ప్రవర్ధన్ రెడ్డికి రు. 5 లక్షలు నగదు ప్రోత్సాహన్ని, 61వ ర్యాంకు సాధించిన వేగేశ్న రోహిత్ వర్మకు రు. 2 లక్షల నగదు పురస్కారాలను చైర్మన్ నరేంద్ర అందచేశారు.



విజయకేతనం చూపుతున్న విద్యార్థులు

అధిక విద్యుత్ బిల్లుల వసూళ్లతో

ప్రజలను నిలువు దోపిడీ చేస్తున్న ప్రభుత్వం

- 50వ డివిజన్ ప్రచారంలో సిపిఎం నాయకులు బాబూరావు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : అధిక విద్యుత్ బిల్లులు వసూళ్ళతో ప్రజలను నిలువు దోపిడీ చేస్తున్న వైసిపి, బిజెపి ప్రభుత్వ విధానాలపై మరో విద్యుత్ ఉద్యమానికి సిద్ధం కావాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సి.హెచ్. బాబూరావు పిలుపునిచ్చారు. సిపిఎం పశ్చిమ సిటీ ఆధ్వర్యంలో బుధవారం 50వ డివిజన్ గొల్లపాలెం గట్టు, జోడుబొమ్మల సెంటర్ వద్ద నుండి ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సి.హెచ్. బాబురావు పాల్గొని విద్యుత్ విధానాల ప్రమాదాన్ని ఎత్తిచూపుతూ ఇంటింటికి కరపత్రాలు పంపిణీ చేశారు. పెరిగిన విద్యుత్ బిల్లులను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు తమకు అధిక బిల్లులు వచ్చాయంటూ వారికి వచ్చిన బిల్లులను సిపిఎం నాయకులకు చూపించి వాపోయారు. ఈ సందర్భంగా బాబూరావు, కార్పొరేటర్ బోయి సత్యబాబు మాట్లాడుతూ. విద్యుత్ రాయితీలలో కోతలు, సర్దుబాటు చార్జీల పేరుతో భారాలు, స్మార్ట్ మీటర్ల టెండరు, ప్రజల వద్ద నుండి వసూళ్లపై సమాచారాన్ని ప్రజల ముందు ఉంచాలని కోరారు. ఎస్సీ ,ఎస్టీ ,ఎంబీసీలు, క్షౌరశాలలు, లాండ్రీలకు విద్యుత్ రాయితీలపై శ్వేత పత్రం ప్రకటించాలని బాబూరావు డిమాండ్ చేశారు. చిరు వ్యాపారులను కూడా వదలని విద్యుత్ బాదుడుతో ప్రజలు అల్లాడిపోతున్నారని తెలిపారు. పెరిగిన విద్యుత్ చార్జీలపై ప్రజల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నా ప్రభుత్వానికి పట్టకపోవటం బాధాకరమన్నారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో విద్యుత్ సంస్కరణలను ప్రజలు ఎదుర్కొన్నారని, అప్పుడు వామపక్షాలు పోరాడిన విషయం తెలుసుకోవాలన్నారు. నేడు మోడీ ఆదేశాలకు లొంగి గత ప్రభుత్వ బాటలోనే బాదుడు చేపట్టడం దుర్మార్గమన్నారు. నవరత్నాలు ముసుగులో నవభారాలు మోపుతున్నారని మండిపడ్డారు. స్మార్ట్ మీటర్ వల్ల ప్రజలకు ప్రయోజనం ఏమిటో ప్రభుత్వం చెప్పాలన్నారు. గతంలో విద్యుత్ పోరాటాలతోనే ప్రభుత్వాలు గద్దె దిగవలసి వచ్చిందన్న విషయం వైసిపి ప్రభుత్వం తెలుసుకుంటే మంచిదని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మాజీ కార్పొరేటర్ గాదె ఆదిలక్ష్మి, రాజు, గుర్రప్ప, రవి తదితరులు పాల్గొన్నారు.



విద్యుత్ బిల్లులు అధికంగా వచ్చాయంటూ సిపిఎం నాయకులకు చూపుతున్న స్థానిక మహిళ



ఆలిండియా నీట్, ఎపి ఎంసెట్లో

శ్రీ చైతన్య ప్రభంజనం

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : నీట్ - 2023 ఫలితాలలో నగరంలోని శ్రీ చైతన్య విజయవాడ డేస్కాలర్స్ ఇంద్ర టవర్స్ విద్యార్థులు మెడికల్ విభాగంలో రికార్డులను తిరగరాశారని శ్రీ చైతన్య విద్యా సంస్థల ఎగ్జిక్యూటివ్ ఏజిఎం మద్దినేని మురళీకృష్ణ, అన్నారు. ఎం.జి.రోడ్డులోని శ్రీ చైతన్య కళాశాలలో బుధవారం ఉదయం విలేకరుల సమావేశం ఏర్పాటుచేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ విద్యార్థి బొరా వరుణ్ చక్రవర్తి ఆలిండియా కేటగిరిలో 1వ ర్యాంకు 720కి 720 మార్కులు సాధించినట్లు తెలిపారు. 100లోపు ఏడు ర్యాంకులు తమ విద్యార్థులు సాధించారని అన్నారు. అలాగే శ్రీ చైతన్య విజయవాడ విద్యార్థులు రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన ఎంసెట్ - 2023లో కూడా అద్భుత విజయాలు సాధించారన్నారు. అగ్రికల్చరల్ విభాగంలో 10లోపు 8 ర్యాంకులు, 50లోపు 22 ర్యాంకులు, 100లోపు 34 ర్యాంకులు సాధించినట్లు తెలిపారు. అలాగే ఇంజనీరింగ్ విభాగంలో 10లోపు ఒకటి, 50లోపు 15 ర్యాంకులు, 100లోపు 33 ర్యాంకులు సాధించినట్లు తెలియచేశారు.

వినోదం,కుటుంబ కథా చిత్రం 'నారాయణ అండ్ కో'


ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : కామెడీ, ఫ్యామిలి ఎంటర్టైన్మెంట్ చక్కటి కథతో తెలుగు ప్రేక్షకులను, అశేష మహిళా అభిమానులను అలరించిన ఆమని ముఖ్య పాత్రలో 'నారాయణ అండ్ కో' పేరుతో ఈ నెల 30 తేదిన తెలుగు ప్రేక్షకుల ముందుకు రానున్నట్లు సినిమా ప్రధాన పాత్ర పోషిస్తున్న నటి ఆమని తెలిపారు. బుధవారం సాయంత్రం విజయవాడ నగరంలో నారాయణ అండ్ కో చిత్రం యునిట్ సందడి చేసారు. నగరంలో ప్రవేట్ హెూటల్ లో చిత్ర యునిట్ మీడియా సమావేశం నిర్వహించారు. ఆరోగ్య కరమైన హాస్యం తో కుటుంభ సమేతంగా చూసే సినిమా నారాయణ అండ్ కో సినిమా అని ఈ సందర్భంగా ప్రముఖ సీనియర్ నటి ఆమని తెలిపారు. హీరో జయకష్ణ, కథానాయకులు పూజా కిరణ్,హారతి సీనియర్ నటుడు జయ



ప్రసాద్, కామిడన్స్ సప్తగిరి,అలిరాజా పలువురు నటించి అలరించారని ఆమని తెలిపారు. ఈ సినిమా చిన్నా పాపిశెట్టి దర్శకత్వం వహించగా నిర్మాతలుగా పాపిశెట్టి బ్రదర్స్,సుధాకర్ కోమాకుల వ్యవహరించారు.

'శారద' విద్యా సంస్థలకు జాతీయ స్థాయి ర్యాంకులు

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : నీట్ -2023 జాతీయ స్థాయి ప్రవేశ పరీక్షా ఫలితాలలో మొగల్‌రాజపురంలోని శారద విద్యా సంస్థల విద్యార్థులు జాతీయ స్థాయి ర్యాంకులు సాధించారని సంస్థ వైస్ చైర్మన్ డాక్టర్ వై.రమేష్ బాబు తెలిపారు. మొగల్‌రాజపురంలోని సంస్థ కార్యాలయంలో బుధవారం ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన వివరాలను తెలియచేశారు.



శారద విద్యా సంస్థలకు చెందిన సీనియర్ బైపిసి విద్యార్థులు జాతీయ స్థాయిలో టి.భావిన (2010), వై.శ్రీహిత (2466), ఆర్. వేలంగిణి (3329) , బి.రోహిత వర్షిత్ (8087), పి.రమ్య నాగసాయి (8738) జాతీయ స్థాయి ర్యాంకులు సాధించారని తెలిపారు. తమ విద్యా సంస్థలకు చెందిన 150 మంది విద్యార్థులు నీట్ - 2023 ప్రవేశ పరీక్ష రాయగా సుమారు 75 మంది సీటు సాధించే ర్యాంకులు సాధించారన్నారు. తక్కువ మందితోనే ఇటు రాష్ట్రస్థాయిలోనే కాకుండా అటు జాతీయ స్థాయిలో కూడా మంచి ఫలితాలు సాధించడం సంతోషంగా ఉందన్నారు. మంచి ర్యాంకులు సాధించానికి చక్కని ప్రణాళిక, అధ్యాపకుల సలహాలు సూచనలు, విద్యార్థుల కృషి, తల్లిదండ్రుల సహకారం ఎంతో ఉందన్నారు. 150 మంది సాధారణ విద్యార్థులలో 75 మంది నీట్ 2023 ప్రవేశ పరీక్షా ఫలితాలలో మంచి ర్యాంకులు సాధించడం తమకు ఎంతో ఆనందంగా ఉందన్నారు. పరిమితమైన విద్యార్థులతో ఇంతమంచి ఫలితాలు సాధించడం ఆనందంగా ఉందని విద్యా సంస్థల మేనేజింగ్ డైరెక్టర్ వై.శారదాదేవి అన్నారు. తమ విద్యార్థులు మంచి సీటు సాధించే ర్యాంకులు సాధించలో విద్యార్థుల కృషి, పట్టుదలతో పాటు, మేనేజ్‌మెంట్, అధ్యాపక బృందం సహాయ సహకారాలు కూడా తమకు ఉండటం ఎంతో ఆనందంగా ఉందని కళాశాల అడ్వైజర్ ఈయస్ఆర్కె ప్రసాద్, జనరల్ మేనేజర్ జి.వి.రావు అన్నారు.

నీట్లో కెబిఎన్ విద్యార్థిని ప్రతిభ

ప్రజాశక్తి-వన్‌టౌన్ : అఖిల భారత స్థాయిలో మెడికల్ సీట్ల ప్రవేశ పరీక్షకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం నిర్వహించిన నీట్ -2023 పరీక్షలో కాకరపర్తి భావనారాయణ కళాశాల విద్యార్థిని ఎన్. పావనిశ్వేత అద్భుతమైన ప్రతిభను కనబరిచినట్లు ఆ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వీ. నారాయణరావు తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం కళాశాలలో విద్యార్థులకు అభినందన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ వి. నారాయణరావు మాట్లాడుతూ నీట్ పరీక్షలో పావని శ్వేత 96.95 శాతం పర్సంటైల్‌తో సీటును కన్ఫర్మ్ చేసుకుందని పేర్కొన్నారు. అలాగే డీఆర్ జయక్రిష్టియనా 90.33 పర్సంటైల్‌తో బీడీఎస్ సీటును పొందేందుకు అర్హత పొందినట్లు పేర్కొన్నారు. కేవలం ఆరుగురు విద్యార్థులతో లాంగ్‌టర్మ్ కోచింగ్‌ను చేపట్టిగా అందులో ఒకరికి మెడికల్ సీటు మరొకరికి డెంటల్ సీటు వచ్చే అవకాశం కలిగిందని పేర్కొన్నారు. ప్రతిభ చూపిన పావనిశ్వేతను, విద్యార్థులను తీర్చిదిద్దిన అధ్యాపకులు కోచింగ్ ఇన్‌చార్జి చంద్రశేఖర్ ఇతర అధ్యాపకులను కళాశాల యజమాన్యం సత్కరించింది. ఈ కార్యక్రమంలో ఎస్‌కెపివివి హిందూ హైస్కూల్స్ కమిటీ ప్రధాన కార్యదర్శి గోపిశెట్టి మల్లయ్య, కళాశాల అధ్యక్ష,



విద్యార్థినిని అభినందిస్తున్న కెబిఎన్ కళాశాల యాజమాన్యం

కార్యదర్శులు తొమ్మండ్రు శేషయ్య, తూనికుంట్ల శ్రీనివాసు, కోశాధికారి అన్నం రామకష్ణారావు, సహాయ కార్యదర్శి రామారావు, ప్రిన్సిపాల్ డాక్టర్ వీ. నారాయణరావు, వైస్ ప్రిన్సిపాల్స్ పీఎల్ రమేష్, డాక్టర్ ఎం వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.